## ఇసుక ధర టన్నుకు రూ.88 లు తగ్గింపు

**: ఇతర రాష్ట్రాలకు అక్రమంగా ఇసుకను తరలింపుపై చర్యలు**
**: అంతరాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్ట్‌లు - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇసుక కు సీనరేజీ ఫీజు, డీఎంఎఫ్, మెరిట్ కింద మెట్రిక్ టన్నుకు 88 రూపాయలు ఉండగా, ప్రస్తుతం ప్రభుత్వం ఆ ఫీజులను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు అక్రమంగా ఇసుకను తరలించకుండా అంతరాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. నదీ పరీవాహక గ్రామాల ప్రజలు పంచాయతీ సెక్రెటరీ ల అనుమతితో స్వంతపనులు, గ్రామ అవసరాలు,కమ్యూనిటీ పనుల కోసం యంత్రాలు లేకుండా ఎద్దుల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను రవాణా చేసుకోవచ్చునని తెలిపారు..ఇందుకు సంబంధించి ప్రత్యేకమైన యాప్ కూడా అందుబాటులోకి రానుందని కలెక్టర్ తెలిపారు.. రీచ్ లు, డిసిల్టేషన్ పాయింట్ల వద్దకు అనుమతించిన ఇసుకను రవాణా చేసే వాహనాలకు ఉచిత ఇసుక రవాణా వాహనం అనే బ్యానర్ ఉండడంతో పాటు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్ లేదా డ్రైవర్ల మొబైల్ లలో జిపిఎస్ ఎనేబుల్ నోటిఫికేషన్ ఉండాల న్నారు... బోర్లు,బ్రిడ్జి ల వద్ద ఇసుక తవ్వకాలు జరుగకుండా వీఆర్వో, పంచాయతీ సెక్రటరీ లు పర్యవేక్షణ చేయాలన్నారు... ఇసుక రీచుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇసుక ట్రాన్స్పోర్టేషన్ ను పటిష్ఠంగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు..జిల్లాలో ఇసుక లభ్యత ఉన్న ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, గనుల శాఖ డిడి రవిచంద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, డిపిఓ భాస్కర్, డిటిసి శాంతకుమారి, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## విచారణ చేసి న్యాయం చేస్తాం..

**- ఎస్పీ బిందు మాధవ్**

**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 141 ఫిర్యాదులు**

**కర్నూలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 141 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) శ్రేయాస్ ఇన్ఫ్రా మార్కెటింగ్ ప్రవేట్ లిమిటెడ్ పేరుతో 12 కోట్లు కట్టించుకున్నామని చెప్పి లక్షకు లక్ష 18 నెలలో ఇస్తామని చెప్పి, వెంచర్లు, ట్రేడింగ్ వంటి బిజినెస్ చేస్తామని, 30 వేల మందికి కస్టమర్స్ ఉన్నారని చెప్పి డబ్బులు కట్టించు కుని మోసం చేశారని కర్నూలు, ధనలక్ష్మి నగర్ కు చెందిన వెంకట సుబ్బారెడ్డి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ శివశంకర్ పాల్గొన్నారు.



# వైన్ షాపులు కాదు.. ఓపెన్ బార్లు..!

- మద్యం దుకాణాల్లో సిట్టింగ్ ఏర్పాట్లు
- అనుమతులు రాకముందే పక్కాగా..
- పర్మిట్ రూములు
- గ్రీన్ మ్యాట్లతో సిట్టింగ్ ఏర్పాటు
- ట్రాఫిక్ ఇబ్బంది అయినా అడిగే దిక్కులేదు







**రాష్ట్ర ప్రభుత్వ నూతన మద్యం పాలసీలో వైన్ షాపులు మాత్రమే వచ్చాయా.. లేక ఓపెన్ బార్లు వచ్చాయా..! అనే అనుమానం చాలామందికి వస్తుంది. పేరుకు వైన్ షాప్‌లే కానీ అంతా బార్ లాగా సెట్టింగ్ ఏర్పాట్లు పక్కాగా చేసేసుకున్నారు. దీంతో అవి వైన్ షాప్‌లా లేక బార్‌లా అనే అనుమానం సర్వత్రా వస్తుంది. మరి సిట్టింగ్ ఏర్పాట్లను నిరోధించాల్సిన ఎక్సైజ్ పోలీసులు ఏం చేస్తున్నారంటే...**

**కర్నూలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో తాజాగా వైన్ షాపుల ఏర్పాటు జరిగింది. చాలా చోట్ల రాజకీయ నాయకులు సిండికేట్లు ఏర్పాటు చేసి మరీ మద్యం వ్యాపారానికి వెన్నుదన్నుగా ఉన్నారు. నాయకులే అండగా ఉండటంతో క్రమబద్ధీక రించాల్సిన ఎక్సైజ్ పోలీసులు ఏం చేద్దామా .. అని చూస్తూ ఉన్నారు తప్ప నివారించడం లేదు. వైన్ షాపులు ప్రారంభమై ఇంకా నెలరోజులు కూడా కాలేదు. అప్పుడే అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. పేరుకు వైన్ షాప్ అయినా అదే కాంపౌండ్‌లో మద్యం అమ్మడంతో పాటు.. తాగించ డం తదితర ఏర్పాట్లు చేసుకున్నారు. దీంతో వైన్ షాప్ స్థాయిని మించి.. పర్మిట్ రూమ్ స్థాయికి వచ్చింది.. అది కూడా మించి సెట్టింగ్‌తో కూడిన ఓపెన్ బార్ లాగా తయారు చేసుకున్నారు. ఇదంతా ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా వ్యతిరేకం. ప్రభుత్వం ప్రస్తుతం వైన్ షాపులు ఇచ్చింది. అదే పాలసీలో త్వరలో పర్మిట్ రూముకు గాని, సిట్టింగ్ రూంకు గాని పర్మిషన్ ఇస్తుందా లేక సిట్టింగ్ కేవలం బార్లకు మాత్రమే ఇస్తుందా అనేది ఇంకా స్పష్టం కాలేదు. ఇలాంటి తరుణంలో వైన్ షాపులనే బార్లుగా మార్చేస్తే భవిష్యత్తులో ప్రభుత్వానికి భారీ నష్టాలు వచ్చే అవకాశం ఉంది.

ఉమ్మడి జిల్లాలో చాలా చోట్ల నాయకుల అండదండలతో మద్యం వ్యాపారం సాగుతోంది. అయితే ప్రత్యేకించి కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మద్యం వ్యాపారం నిబంధనల మేరకే జరగాలని రాష్ట్ర మంత్రి, కర్నూలు శాసనసభ్యులు టీజీ.భరత్ ప్రత్యేకంగా ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఆ నియోజకవర్గ పరిధిలోని తెలుగు తమ్ముళ్ల ఎవరు మద్యం అక్రమ వ్యాపారం జోలికి వెళ్లలేదు. దీంతో ఇప్పటివరకు కర్నూలు అసెంబ్లీ పరిధిలో మద్యం సిండికేట్ వ్యాపారం లేదని చెప్పవచ్చు. అయితే కొందరు మాత్రం మద్యం షాపులను బార్లుగా మార్చేసి మద్యం వ్యాపారంలో అక్రమాలకు తెరతీశారు. ఇలాంటి అక్రమాలు జరిగితే విపక్ష పార్టీలు మంత్రి అండదండలే కారణం అంటూ ధ్వజమెత్తే అవకాశం లేకపోలేదు. ఇలాంటి ఓపెన్ బార్ దుకాణానికి సంబంధించి వచ్చిన ఫిర్యాదులలో ఒకటి ఇలా ఉంది. ప్రకాష్ నగర్ ప్రాంతంలోని ఫ్రెండ్స్ వైన్ షాప్‌పై ఫిర్యాదులు బాగా వచ్చాయి. సదరు వైన్ షాపు ఏర్పాటు ముందస్తు ప్రణాళికతో చేశారు. ఒక స్థలం మధ్యలో షాప్ పెట్టారు. ముందు వైపు టూ వీలర్ పార్కింగ్ పెట్టారు. వెనకవైపు సిట్టింగ్ ఏర్పాటు చేశారు.

• వివరాలు 2లో

## ఆదోని మండలాన్ని నాలుగు మండలాలుగా విభజించాలి

**: ఎమ్మెల్యే పార్థసారథి**

**ఆదోని,అక్టోబరు 28,ప్రభాతవార్త**

ఆదోని మండలాన్ని నాలుగు మండలాలుగా విభజించి అధికార వికేంద్రీకరణ చేసేందుకు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. సోమవారం విజయవాడలోని సిఎంఓ కార్యాల యంలో సిఎం చంద్రబాబునాయుడును ఎమ్మెల్యే పార్థసారథి మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదోని రూరల్ మండలం రాష్ట్రంలోని రెండో అతి పెద్ద మండలం అని సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఒకే మండలం ఉండడం కారణంగా అధికారులు తక్కువగా ఉండడం,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు కూడా తక్కువ రావడం వల్ల అభివృద్ధికి నోచుకోవడం లేదని సిఎంకు విన్నవించారు. రాష్ట్రంలో వేరే నియోజకవర్గాల కన్నా ఎక్కువ నిధులు ఇస్తేనే ఆదోని నియోజకవర్గంలో తాగు,సాగునీరు సమస్యలు,ప్రతి గ్రామానికి మంచి రోడ్లు,ప్రజలందరికి మౌలిక సదుపాయాలు కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. రూ.25 కోట్లు ఎన్ఆర్ఈజిఎస్ నిధులు మండలానికి కేటాయించాలని కోరినట్లు తెలిపారు.



## గడువు లోపు అర్జీలు పరిష్కరించాలి

**: ఎప్పటికప్పుడు లాగిన్ చెక్ చేసుకుంటూ అర్జీలను పరిశీలించాలి**
**: అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీల పరిష్కారంలో గడువు దాటితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను హెచ్చ రించారు. సోమవారం కలెక్టరేట్ సున యన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆదొని లో నీటి సరఫరాకు సంబంధించి వచ్చిన అర్జీ పరిష్కారంలో గడువు దాటడంపై కలెక్టర్ ఆదొని మున్సిపల్ కమీషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో గడువు దాటకూడదని ఎన్నో సార్లు సమావేశాల్లో, వీడియో కాన్ఫరెన్స్ లో చెప్పినప్పటికీ మళ్లీ గడువు దాటిన తర్వాత అర్జీ పరిష్కరిం చడం ఏంటి అని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్జీల పరిష్కారంలో గడువు దాటితే సహించేది లేదని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. లాగిన్ లో అర్జీలను ఓపెన్ చేసి చూడని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయా లని కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. వెల్దుర్తి, కృష్ణగిరి మండల వ్యవసాయ అధికారులు, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ వద్ద ఏడు రోజు లైనా అర్జీ చూడలేదని, వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి, డిఆర్వో లను ఆదేశించారు. అలాగే ఆదొని ఎంపిడిఓ వద్ద దరఖాస్తులు వచ్చి ఐదు రోజులు అయినా ఓపెన్ చేయలేదని ఎంపిడిఓకు నోటీసులు ఇవ్వాలని జిల్లా పరిషత్ సీఈఓను కలెక్టర్ ఆదేశిం చారు. అలాగే మిగిలిన అధికారులు కూడా ఎప్పటికప్పుడు లాగిన్ చెక్ చేసుకుంటూ అర్జీలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీఓ పత్తికొండ, ఆర్డీఓ కర్నూలు, డిపిఓ, సబ్ కలెక్టర్ ఆదొని , వ్యవసాయ శాఖ, పంచాయతీ రాజ్ ఈ ఈ, పత్తికొండ సర్వేయర్, డిఐజి కర్నూలు, ఆర్జేడీ కర్నూలు, ఎమ్మిగనూరు ఎస్డిపిఓ ల వద్ద 33 అర్జీలు రీఓపెన్ అయ్యాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..అలాగే సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి ఇంకా 28 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటికి ప్రాధాన్యతనిచ్చి, నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. సమావే శంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్యాపిలిలో సంచలనంగా మారిన.. ప్రభాతవార్త కథనం

**: ఆర్ఎంపి క్లీనిక్‌లపై కొనసాగుతున్న తనిఖీల పర్వాలు**
**: మెడికల్‌షాపులలో తనిఖీలు చేస్తున్న వైద్యాధికారులు**





**ప్యాపిలి అక్టోబరు28ప్రభాతవార్త:** ఆర్ఎంపిల చేతిమాత్ర..వైకుంఠయాత్ర..ప్రాణాలను రక్షించండి సారూ.. ప్యాపిలిలో రెచ్చిపోతున్న వైద్యులు కాని వైద్యశిఖామణులు..సెలైన్ బాటిళ్లు పెడుతున్న ఆర్ఎంపిలు..కమీషన్ల కోసం ప్రసవకేసులను డోన్, కర్నూలుకు రెఫర్..వైద్యాధికారుల తనిఖీలు శూన్యం.. ఆడింది ఆట..పాడింది పాటగా ఆర్ఎంపిల వ్యవహారాలు అన్న ప్రభాతవార్త కథనం ప్యాపిలిలో సంచలనంగా మారింది. ప్రభాతవార్తపై స్పందించిన జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వైద్యాధికారులు ఆర్ఎంపిల క్లీనిక్‌లలో తనిఖీల పర్వాలను కొనసాగిస్తున్నారు. మెడికల్‌షాపులలో కూడ తనిఖీలను ముమ్మరం చేశారు. రెండు రోజుల క్రితం ఆర్ఎంపి దేవేంద్ర క్లీనిక్‌ను తనిఖీ చేసిన ప్యాపిలి వైద్యాధికారి వాణిశ్రీ సోమవారం పట్టణంలోని సాయన్న ఆర్ఎంపి క్లీనిక్‌లో తనిఖీలు చేసి ప్రథమ చికిత్సలు చేయకుండ సెలైన్ బాటిళ్లు, ఇంజక్షన్లు వేస్తున్నట్లు గుర్తించారు. సాయన్న కుమారుడు డిఫార్మసి కోర్సు చేసినప్పటికి వైద్యం చేయడానికి ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు తీసుకోలేదని డాక్టరు వాణిశ్రీ తెలిపారు. వరుణ్ ఆర్ఎంపి క్లీనిక్‌లో ప్రథమ చికిత్సలు చేయాలని, అంతకు మించి వైద్యసేవలను అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అని ్న ఆర్ఎంపిల క్లీనిక్‌లు, మెడికల్ షాపులను తనిఖీలు చేస్తామని, నిబంధనలను ఉల్లంఘించి ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపిలు చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా దత్తసాయి మెడికల్ స్టోర్‌లో తనిఖీలు నిర్వహించి కాలం చెల్లిన మందులను గుర్తించారు. మెడికల్‌షాపును అపరిశుభ్ర వాతావరణంలో నిర్వహిస్తున్నారని తనిఖీలలో వెల్లడైన అంశాలపై ఉన్నతాధికారులకు పిర్యాదులు చేస్తామని తెలిపారు. ఇప్పటికైన ఆర్ఎంపిలు తమ పరిధిలోని వైద్యం అందించాలని లేకపోతే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**- ఏపీ సేవా సర్వీసులను క్లియర్ చేయండి**
**- అధికారులను అదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధిః** ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు జి రాజకుమారి జిలా ్ల అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ పి విష్ణుచరణ్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వీకరించిన ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి నిర్ణితకాల పరిమితిలోగా పరిష్కరించాలన్నారు. ప్రజాఫిర్యాదులపై సిఎంఓ కార్యాలయం నుండి నిరంతర తనిఖీలు చేస్తున్నారని ఏమాత్రం ఆశ్రద్ద చేయకుండా వెంటనే స్పందించి సమస్యలకు పరిష్కారమార ్గం చూపాలన్నారు. ఇంకా 30 ఫిర్యాదులు చూడకపోవడం బియాండ్ ఎస్ఎల్ఏలో 29 ధరకాస్తులు, రీ ఓపెన్ అయిన ధరఖాస్తులు 205 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 72 గంటలకు మించి ఒక్క గ్రీవెన్స్ కూడ పెండింగ్‌లో ఉండకూడదని గతంలో అదేశాలు ఇచ్చినప్పటికి నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని కలెక్టర్ సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. రెవిన్యూశాఖకు సంబంధించిన ధరఖాస్తులే అధికంగా ఉన్నాయని సంబంధిత తహాశీల్దార్ లతో సమావేశాలు నిర్వహించి ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులకు తెలుగులో అర్ధమయ్యేరీతిలో అర్ధవంతంగా రాసి ఎండార్స్ ఇవ్వాలని కలెక్టర్ అదేశించారు. ఏపీ సేవా సర్వీసులకు సంబంధించిన ధరఖాస్తులు కూడ అధిక సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే క్లియర్ చేయాలని కలెక్టరు అదేశించారు.



ప్రజాసమస్యల పరిష్కారవేదిక ద్వారా స్వీకరించిన కొన్ని ఆర్జీలుః బేతంచెర్ల మండలం జెండాపేట గ్రామస్థురాలు షేక్ ఉశేన్‌బి తనకు 90 శాతం వికలాంగత్వం ఉండడంతో పెన ్షన్ రూ.6 వేలు పొందుచున్నానని తనకు పెన్షన్ సరిపోవడం లేదని రూ.15 వేలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టరుకు విన్నవించుకున్నారు. పాములపాడు మండలం బి లింగాల గ్రామానికి చెందిన నాగేశ్వర్‌రావు తనకు గ్రామ పొలిమేరలో సర్వేనం.148లో 3.08 ఎకరాల భూమి ఉన్నదని ఆ భూమి ఇంతవరకు అన్‌లైన్‌లో చేయలేదని అన్‌లైన్ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు ధరఖాస్తు సమర్పించుకున్నారు. ప్యాపిలి మండలం అలేబాద్ తాండ గ్రామ కాపురస్తురాలు అన్నపూర్ణబాయి తన భర్త 2021 సంవత ్సరంలో ప్రమాదవశాత్తు మరణించాడని, తనకు ఒక కుమారుడు ఉన్నాడని తాను పేదరికంతో బాధపడుతున్నానని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయగలరని కోరుతూ జిల్లా కలెక్టరుకు ధరఖాస్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో 198 మంది ఆర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరుకు ఆర్జీలు సమర్పించుకున్నారు. ఈసమస్యలన్ని వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తు కలెక్టరు అదేశాలు జారీ చేశారు.

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎం.పి. ఎమ్మేల్యే,



**నందికొట్కూరు,అక్టోబర్ 28, ప్రభాతవార్త:** పట్టణంలోని పగిడ్యాల రోడ్డు లోని బైరెడ్డి నగర్‌లో రూ. 1.10 కోట్లతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్‌ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డా.బైరెడ్డి శబరి, నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య సోమవారం ప్రారంభించారు. పట్టణంలో త్వరలో ఇంకా రెండు అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు అవుతాయని, రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యం కకొరకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వారు తెలిపారు. అలాగే మండల ప్రాథమిక పాఠశాలను ఎం.పి.పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న అన్ని సమస్యలను ప్రధానోపాధ్యాయులు ఎం.పి.కి వివవరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, కౌన్సిలర్లు, స్తానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**భారీ పోలీసు బందొబస్తు :** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభో త్సవానికి ఎం.పి. ఎమ్మేల్యే రావడంతో వారని కలిసేందుకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఆత్మకూరు డియస్పీ రామాంజినాయక్ పర్యవేక్షణలో పట్టణ సి.ఐ. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం ఆధ్వర్యంలో భారీ పోలీసు భంధోబస్తు నిర్వహించారు.

## వైద్యవృత్తి ఎంతో పవిత్రమైనది : యంపి



**నంద్యాల, అక్టోబరు 28,ప్రబాతవార్తప్రతినిది**

వైద్యవృత్తి ఎంతో బాద్యతతో చేయాల్సి ఉంటుందని అది చాలా పవిత్రమైనదని యంపి డాక్టరు బైరెడ్డి శబరి అన్నారు. సోమవారము నంద్యాలో మధుమణి నర్సింగ్ హోం సమావేష మందిరము ఇండియన్ మెడికల్ అసోషియేషన్‌అద్వర్యంలో నంద్యాల యంపి బైరెడ్డి శబరిని ఘనంగా సత్కరించారు. ఈసందర్బముగా వైద్యులను ఉద్దేశించా యంపి మాట్లాడుతూ కోల్‌కత్తా గనరములో ద్యూటి డాక్టరు సస్యపై దాడి చేసి అత్చాచారము హత్యచేయడము చాలా బాదదేస్తోందని దేశంలో ఇలాంటి సంఘటనలు పునరావృతము కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుతా ్వలు కఠిన చర్యలు తీసుకోవాలనిఅమె కోరారు. రాత్రివేళల్లో ద్యూటి డాక్టర్కుఉ ప్రభుత్వం రక్షణ కల్పించాలని రాష్ట్ర వైద్యులరక్షణ చట్టంలో సవరణలు చేసిఏడేల్లుదోసులకు శిక్ష పడేలా చూడాలని డాక్టర్ల ప్రొటక్షన్ యాక్టు కేంద్రం తీసుకురావాలని సుప్రింకోర్టు అదేశాల ప్రకారము విచారణ చేసి ప్రదామిక అదారాలు ఉంటనే డాక్టర్లపై పోలీసులు కేసు నమోదు చేయాలని అమె కోరారు.నంద్యాల ఐయంఏ అద్వర్యంతో డాక్టరుమదుమని నాయకత్వంలో వైద్యులు నల్లమల అరణ్యంలోని చెంచు(గిరిజన) గైడెంలకు వెల్లి వైద్యసేవలు అందించడం అబినందనీయమన్నారు.ఈకార్యక్రమంలోఐయంఏ రాష్ట్ర మాజీ అద్యక్షులు రవికృష్ణనంద్యాల మాజీ అద్యక్షులు డాక్టరు వసుదరాణి, ప్రస్తుత అద్యక్షులు డాక్టరు మదుసూదన్‌రావు, కార్యదర్శి డాక్టరు ఫణిత్‌కుమారు సీనియర్ డాక్టరు గెలివి సహదేవుడువైద్యఉలు విజబాస్కర్‌రెడ్డి అనిల్‌కుమారునాగమని తదితరులు పాల్గొన్నారు.

## కార్తిక మాసోత్సవాల ఏర్పాట్లపై పరిశీలన



**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్28,ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో నవంబర్ 2 నుండి డిసెంబర్ 1వరకు జరుగనున్న కార్తికమాసోత్సవాల ఏర్పాట్లపై సోమవారంనాడు శ్రీశైలం దేవస్థానం ఇన్‌చార్జ్ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో బాగంగానే ఆలయ క్యూలైన్లు,లడ్డుప్రసాదాలు తయాంరీ,ఆలయ పుష్కరిణీ వద్ద లక్షదీపోత్సవం-పుష్కరిణీ హారతీ ఏర్పాట్లు,పాతాళగంగ వద్ద ఏర్పాట్లు,పార్కింగ్ ప్రదేశాల ఏర్పాట్లు, మొదలైన వాటిని పరిశీలించడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లడుతూ కార్తికమాసంలోభక్తులు కోరినన్ని లడ్డు ప్రసాదాలు ఇచ్చేందుకు ఎప్పటికప్పుడు అవసరమైన మేరకు లడ్డు ప్రసాదాలను సిద్దంగా ఉంచుకోవలన్నారు.ముఖ్యంగా శని,ఆది, సోమవారాలు,ప్రభుత్వ సెలవురోజులు,పర్వదినాలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు.భక్తులరద్దీకికనుగుణంగా అవసరమైన మేరకు ప్రసాదాలు తయారిలో ఉండలన్నారు.అదే విధంగా లక్షదీపోత్సవం,దశవిధహారతుల కార్యక్రమాన్ని శ్రీస్వామిఅమ్మవార్ల కైంకర్యంగా జరిపించడం జరుగుతోందని,కాబట్టి ఎలాంటిలోపాలు లేకుండా శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహింపజేయాలని ఆలయ విభాగానికి సూచించారు.ఈక్రమంలోనే అన్ని విబాగాల అధికారులు సమన్వయంతో విధులను నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఈ ఎం.నరసింహారెడ్డి,పారిశుధ్య విభాగపు పర్యవేక్షకులు డి.రాధకృష్ణ,శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్,డిఈ ఇన్‌చార్జ్ పి.వి.సుబ్బారెడ్డి,పలువురు సహాయ ఇంజనీర్లు,ఉద్యానవన అదికారి ఎస్.లోకేష్ తదితర సిబ్బంది పాల్గోన్నారు.

# వైన్ షాపులు కాదు.. ఓపెన్ బార్లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కౌంటర్ సేల్స్‌కు పార్కింగ్, సిట్టింగ్ ఏర్పాట్లు ఎందుకు.. ఆటోలు, కార్లు వచ్చాయంటే కాంపౌండ్ లోపలికి వెళ్లే అవకాశం లేదు. దీంతో వాటిని రోడ్డుపైనే పార్కింగ్ చేయాల్సి వస్తుంది. వైన్ షాప్ పనిచేస్తున్న ప్రతి సమయంలో కచ్చితంగా మూడు నుంచి ఐదు ఆటోలు షాప్ ముందర రోడ్డుపై నిలబడి ఉంటాయి. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయి. ఈ ట్రాఫిక్ ఇబ్బందులను ట్రాఫిక్ పోలీసులు ఇంకా పట్టించుకున్న దాఖలాలు లేవు.

వాహనాలను రోడ్డుపై ఆపి ఇక్కడి కౌంటర్లో మద్యం కొనుక్కొని ఆ వెనక్కి వెళ్లి హాయిగా, రిలాక్స్‌గా గంటల తరబడి మద్యం సేవించి, కిక్కు ఎక్కాక బయటకు వస్తున్నారు, అప్పుడు రోడ్డుపై ఉన్న వాహనాలను తీస్తున్నారు. ఈ సమస్య తీరుతుందా లేదా మరో మార్గంలో సమస్యను సర్దుబాటు చేసుకుంటారా చూడాల్సిందే. ఇక వైన్ షాపు రోడ్డు పక్కన కాకుండా రోడ్డు నుంచి కాంపౌండ్ లోపల సుమారు 40 అడుగుల లోపలికి పెట్టారు. అసలు సేల్స్ కౌంటర్ అంత లోపలికి పెట్టాల్సిన అవసరం లేదు. ఓన్లీ కౌంటర్ సేల్స్ ఉన్నచోట పార్కింగ్ అవసరం లేదు. కానీ ఇక్కడ పార్కింగ్ కోసం 40 అడుగుల స్థలము వదిలారు. ఇక కౌంటర్ వెనకవైపు అంతా పర్మిట్ రూంలో లాగా ఏర్పాటు చేసేసారు. ఆ పక్కన షామియానాలు ఏర్పాటు చేశారు. దీంతో సదరు షాపులో ఎప్పుడూ మద్యం బాబులు తాగి ఊగుతున్నారు. దీంతో అది వైన్ షాపా లేక ఓపెన్ బారా అన్న అనుమానాలు బలంగా వస్తున్నాయి. ఇలాంటి వ్యాపారాలపై అటు ట్రాఫిక్ పోలీసులు, ఇటు ఎక్సైజ్ పోలీసులతోపాటు, ముఖ్యంగా నియోజకవర్గ శాసనసభ్యులు సైతం దృష్టిసారించి సరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వివరణ ... ఫ్రెండ్స్ వైన్స్‌కు సంబంధించి కర్నూలు ఎక్సైజ్ సీఐ చంద్రహాస్‌ను వివరణ కోరగా ఇప్పటివరకు పర్మిట్ రూంలకు గాని సిట్టింగ్‌లకు గాని ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. అలాంటి ఏర్పాటు చేసుకోవడం పూర్తిగా నిబంధనలకు విరుద్ధమన్నారు. మరి ఫ్రెండ్స్ వైన్‌షాప్‌లో ఉన్న ఏర్పాట్లు సిట్టింగ్ విషయంపై ఆయన దృష్టికి తీసుకురాగా తమ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు తరచుగా పంపించి దాడులు చేయిస్తామని కేవలం కౌంటర్ సేల్స్‌కు మాత్రమే అనుమతిస్తామని వివరణ ఇచ్చారు.

# పట్టణ విస్తీర్ణకు అనుగుణంగా కార్మికులను పెంచాలి

**ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలను పెంచాలి**

**ఆత్మకూరు, అక్టోబర్28, ప్రభాతవార్త:** పట్టణ విస్తీర్ణకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులను పెంచాలని, ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్‌నాయక్, అధ్యక్షులు రజాక్, ఉపాధ్యాక్షులు రణదీర్, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ పేడరేషన్ నాయకులు నాగన్న, పెద్దనాగరాజు, గొడుగు రాజు, తిమ్మలు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించి మున్సిపల్ కార్యాలయం దగ్గర ధర్నా చేసి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్, కమీషనర్ రమేష్‌బాబులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు 2016 నుంచి పెండింగ్‌లో ఉన్న ఫిఎప్ జమ చేయాలన్నారు. పనిముట్లు, వాహనాల రిపేరి, చట్టబద్ధమైన సెలవులు మంజూరు చేయాలన్నారు. కార్మికులు మరణిస్తే వారికి ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు దేవాసు, రమేష్, వినోద్‌కుమార్, హోసన్న, రామకృష్ణ, జీవరత్నమ్మ, సువర్ణమ్మ, మేరమ్మ, దేవమ్మ, సుగుణమ్మ, సామక్క, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ఉమామహేశ్వరస్వామిఅమ్మవార్లకు పల్లకి మహోత్సవం

**బనగానపల్లెరూరల్, అక్టోబర్28, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా శ్రీ స్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో పల్లకి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పల్లకిసేవ అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు శ్రీస్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్‌శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్‌బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లెను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుదాం

**- బీసీ ఇందిరారెడ్డి**

**- ప్లాస్టిక్‌ను వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలి**

**- పర్యావరణ పరిరక్షణకు అందరు తోడ్పాటునందించాలి**

**బనగానపల్లెరూరల్, అక్టోబర్28, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణాన్ని ఆదర్శంగా పట్టణంగా తీర్చిదిద్దుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక వసతులు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని పొదుపు భవనంలో ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా అవగాహన సదస్సును



ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే టంగుటూరి శీనయ్య, బనగానపల్లె హోటల్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉందని తద్వారా పలు రకాల వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు. చాలా వరకు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి సాధారణ వస్తువులను వాడడం ద్వారా పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ప్లాస్టిక్ వస్తువులను ఎక్కువగా వాడడం వల్ల కేన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అందరు చేతులు కలపాలన్నారు. చెట్లను నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భావితరాల ఆరోగ్యాభివృద్ధికి ప్రతిఒక్కరు తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు. బనగానపల్లెను ఒక ఆదర్శ పట్టణంగా మార్చుకోవాల్సిన బాధ్యత పట్టణ వాసుల పై ఉందని ఆమె గుర్తు చేశారు. కావునా ప్రతిఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భగవాన్ ఎలక్ట్రికల్స్ సంజీవరెడ్డి, సంఘం హోటల్ హైదర్, విఘ్నేశ్వర హోటల్ శ్రావణ్, బాలాజీ, లాయర్ నాగేంద్రారెడ్డి, యనకండ్ల ఖాదర్, తలారి హరి, కోడి నాగేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# హెబ్బటం గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు

**హోళగుంద, అక్టోబర్28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు నరసప్ప, బూత్ ఇన్‌చార్జ్ మల్లికార్జున, గోపాల్, షేక్షావలి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌చార్జ్ నరసప్ప మాట్లాడుతూ టీడీపీ పార్టీ అంటే క్రమశిక్షణ గల పార్టీ అని పార్టీలో సభ్యత్వం ఉన్న



కార్యకర్తలను కాపాడడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతతో పార్టీ సభ్యత్వం నమోదు చేయిస్తున్నమన్నారు. పార్టీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా పార్టీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారన్నారు. సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు ప్రమాదం జరిగితే రూ.5లక్షలు, సహజ మరణం పొందితే మట్టి ఖర్చులకు రూ.10వేలు, అలాగే పేద విద్యార్థులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉన్నత చదువులకు సహకారం అందించేందుకు పార్టీ తోడ్పాటునందిస్తుందని తెలిపారు. గ్రామంలోని వివిధ కాలనీల్లో పార్టీ సభ్యత్వం నమోదు చేయించారు.

# నూతన పాఠశాల భవనాన్ని నిర్మించండి

**హోళగుంద, అక్టోబర్28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మార్లమడుగు గ్రామంలో ఎంపీపీ పాఠశాల నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీపీ పాఠశాలలో దాదాపుగా 140 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నరన్నారు. అయితే ప్రస్తుతం పాఠశాల భవనం పూర్తిగా అధ్వాన్నస్థితిలో ఉందన్నారు. పెచ్చులూడిపడడం, భవనం కూలిపోయే స్థితిలో ఉందని వారు తెలిపారు. గతంలో నాడు నేడు పథకం కింద అదనపు గదులు మంజూరైనప్పటికి ఎవరు కూడా నిర్మించలేదన్నారు. పాఠశాల గదులు పాడైపోయి ఎప్పుడు పడిపోతాయోనన్న స్థితిలో ఉండడం వల్ల మార్లమడుగు గ్రామంలో ఆర్‌డిటీ భవనంలో చదువు చెప్పాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 0-5వ తరగతి వరకు పాఠశాల ఉందన్నారు. పాఠశాలలో విద్యార్థుల పై పెచ్చులూడిపడే ప్రమాదం ఉందన్నారు. నాడు నేడు కింద మంజూరైన నిధులతోగాని, ఇతర నిధులతోగాని పాఠశాలకు నూతన గదులు నిర్మించి పాఠశాల కొనసాగించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రామాంజి, ఎర్రిస్వామి, రంగనల్లారెడ్డి, గుండప్ప, జగదీష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ పెట్టుకో ప్రాణాన్ని నిలుపుకో...

**- రోడ్డుపై వాహనాలు నడిపేవారు ఇంట్లోని కుటుంబ సభ్యులను గుర్తించుకోవాలి**

**- ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు**

**ఆదోనిటౌన్, అక్టోబర్28, ప్రభాతవార్త:** టూవీలర్ మోటార్ వాహనాలను నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు సూచించారు. ఈ మేరకు సోమవారం ఆదోని పట్టణంలోని భీమా సర్కిల్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్స్ రూల్స్‌పై వివరించారు. ఈ



సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు సేఫ్టీ చూసుకోవాలన్నారు. వాహనాలపై రోడ్డుపైకి వచ్చేటప్పుడు ఇంట్లోని కుటుంబ సభ్యులను గుర్తించుకుని నెమ్మదిగా వెళ్లాలన్నారు. టూవీలర్ వాహనదారులు హెల్మెట్‌ను భారంగా భావించొద్దన్నారు. ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ తలకు గాయాలు కాకుండా కాపాడుతుందన్నారు. కార్లలో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలన్నారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులను కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. రాంగ్ రూట్‌లో వెళ్లడం, నో పార్కింగ్ ఏరియాలో వాహనాలను పార్కింగ్ చేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. నిబంధనలను తరచూ అతిక్రమిస్తూ పోతే వాహనదారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలకు లోబడే నడుచుకోవాలన్నారు.

# ఇందిరానగర్,మహాయోగి లక్ష్మమ్మ కాలనీలో టిడిపి సభ్యత్వ నమోదు

**ఆదోని,అక్టోబరు 28,ప్రభాతవార్త :** టిడిపి మాజీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ ఆదేశానుసారం సోమవారం తెదేపా నాయకులు పట్టణంలోని ఇందిరానగర్, మహాయోగి లక్ష్మమ్మ కాలనీల్లో మాజీ ఎమ్మెల్యే మారుతి ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు పలువురితో తెదేపా సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ వీరేష్, రామకృష్ణ, భరత్, రాఘవరెడ్డి, చిన్న భరత్‌కుమార్, చిరంజీవి, కాలనీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిలను కలిసిన కాంగ్రెస్ నేతలు

**:- ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వినతి**

**పెద్దకడుబూరు,అక్టోబరు 28,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను సోమవారం విజయవాడలో నియోజకవర్గ ఇంచార్జ మురళీధర్, పెద్దకడుబూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్‌రాజు తదితర కాంగ్రెస్ నాయకులు కలిశారు. మంత్రాలయం నియోజక



వర్గంలో పెద్దకడుబూరు, కోసిగి, కౌతాళం, మంత్రాలయం మండల కేంద్రాలకు వెళ్లే రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయని మరీ ముఖ్యంగా పెద్దకడుబూరు, ఆదోని, మాలపల్లి నుండి ఎమ్మిగనూరుకు వెళ్లే రహదారులు దారుణంగా తయారైనా అధికార పార్టీ నాయకులు పట్టించుకోవడం లేదని తక్షణమే పనులు ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని షర్మిలకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.20వేలు ఆర్థిక సహాయం, అమ్మఒడి, ప్రతి మహిళకు నెలకు రూ.1500ల సంక్షేమ పథకాల ఊసేలేదని వీటిపై కూడా రాష్ట్ర కమిటీలో చర్చించి అమలయ్యేలా కృషి చేయాలని షర్మిలను కోరినట్లు కాంగ్రెస్ నాయకులు విలేకర్లకు తెలిపారు. తాము పలు సమస్యలను షర్మిల దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిందని త్వరలోనే ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరాటాలకు సిద్ధమవుతుందని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- డిసెంబర్ 14న జాతీయ లోక్‌అదాలత్ - జడ్జి పి.జె.సుధ**

**ఆదోనిలీగల్, అక్టోబర్28, ప్రభాతవార్త;** డిసెంబర్ 14వ తేదీన జరగబోయే లోక్‌అదాలత్‌ను కక్ష్యిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆదోని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ అన్నారు. ఈ మేరకు సోమవారం జడ్జి స్థానిక కోర్టులో మాట్లాడుతూ కోర్టులో పెండింగ్‌లో ఉన్న రాజీ కాదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. రాజీనే రాజమార్గమని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# పాఠశాలల దగ్గర ప్రత్యేక ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలి

**పెద్దకడుబూరు,అక్టోబరు 28,ప్రభాతవార్త :** పెద్దకడుబూరు మండలంలో ఆయా పాఠశాలల దగ్గర విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు కె ప్రశాంత్, భూపాల్, శివకుమార్‌లు తహశీల్దార్ శ్రీనాథ్‌కు సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ తాము చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించినట్లు వారు విలేకర్లకు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఐడి క్రియేట్ చేసే క్రమంలో విద్యార్థుల ఆధార్ కార్డు నందు తప్పులు ఉండడం వలన ఐడి క్రియేట్ కావడం లేదని కాబట్టి విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పాఠశాల స్థాయిలో ఆధార్ సవరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని మండల తహశీల్దార్‌ను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శంకర్‌నాయక్, రాఘవేంద్ర, బసవరాజు, ఉసేనప్ప, మల్లికార్జున, పరమేష్, శ్రీనివాసులు, వీరేష్, నిసార్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలుంటే పరిష్కరించుకోండి

**కొత్తపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** గ్రామాల్లో సమస్యలుంటే పరిష్కరించుకోవాలని తహశీల్దార్ ఉమా రాణి సూచించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి సమస్య ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏ సమస్యకైనా వెంటనే పరిష్కారం చూపేందుకు కృషిచేస్తామన్నారు. అందులో భాగంగానే నిర్వహించిన కార్యక్రమంలో 2 భూమి కొలతల్లో తప్పులున్నాయని భూమి తక్కువగా ఉందని కొలతలు వేసి తన భూమిని తనకు చూపించాలని ఓ రైతు ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈసమస్యలను వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు.

# ఉపాధ్యాయుల ఏర్పాటుకు ఎన్‌సీసీ విద్యార్థుల సాయం

**ఆదోనిటౌన్, అక్టోబర్28, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఆర్‌ఆర్ లేబర్ కాలనీలో ఉన్న మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు 2023 సంవత్సరానికి గానూ ఎన్‌సీసీ ఎంపికైనట్లు విద్యార్థులు వీరేంద్ర, సాయిరామ్, లోకేష్, అజయ్‌కుమార్, మహేష్, అరవింద్, శివకుమార్, చోటాబాషా, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు సోమవారం వారు మాట్లాడుతూ మాకు ఎన్‌సీసీలో ఉన్నందున రూ.3800 సెంట్రల్ నుంచి వస్తుందన్నారు. ఈ మొత్తంలో మా డ్రస్సు, షూస్ తదితర వాటికోసం ఖర్చు చేస్తామన్నారు. రూ.3800లో హెచ్ఎం రూ.2 వేలు చొప్పున 29 మంది ఎన్‌సీసీ విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. మిగిలిన మొత్తం రూ.1800 ప్రతి ఎన్‌సీసీ విద్యార్థి స్వచ్ఛందగా పాఠశాల హెచ్ఎం సార్‌కు అందించడం జరుగుతుందన్నారు. మా పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండడంతో ఉపాధ్యాయులను నియమించుకునేందుకు ఖర్చు చేస్తారన్నారు. తమకు మంచి విద్యాబోధన అందేందుకు ఉపాధ్యాయుల కోసం ఆ నగదును ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు.

# పాణ్యం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్‌గా కదిరికోట రవికిరణ్

**- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా - నూతన కో-ఆర్డినేటర్ కదిరికోట రవికిరణ్**

**గడివేముల, అక్టోబర్28, ప్రభాతవార్త;** పాణ్యం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్‌గా కదిరికోట రవికిరణ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి తనకు బాధ్యతలు అప్పజెప్పారని, తనను పార్టీ గుర్తించడం ఎంతో సంతృప్తికరంగా ఉందన్నారు. పీసీసీ ప్రెసిడెట్ వైఎస్ షర్మిలరెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ పాలక్‌వర్మ, డీసీసీ అధ్యక్షుడు లక్ష్మి నరసింహాయాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ

**- విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు - అడిషనల్ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శారదభాయ్**

**గడివేముల, అక్టోబర్28, ప్రభాతవార్త;** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేయాలని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శారదభాయ్ ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ఆమె స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేశారు. టీబీ రోగుల వివరాలు, రికార్డులను, రోగుల వివరాలు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ టీబీ జబ్బు సోకిన వారికి నెలనెలా సక్రమంగా మందులు అందించాలన్నారు. వారికి తగిన జాగ్రత్తలు, సలహాలు తెలియజేసి చికిత్సలు అందించాలన్నారు. టీబీ వచ్చిన వారు ఆందోళన చెందరాదని, తొందరలోనే జబ్బు నయమవుతుందన్న భరోసా కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే ప్రతిఒక్కరికి మంచి వైద్యసేవలు అందించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కౌతాళం పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

**- ఎమ్మార్పీఎస్ కౌతాళం పట్టణాధ్యక్షులుగా ఎస్.ఆనంద్ ఎంపిక**

**కౌతాళం, అక్టోబర్28, ప్రభాతవార్త;** కౌతాళం పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని సోమవారం కౌతాళంలోని ఎస్సీ కమ్యూనిటీహాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో ఎమ్మార్పీఎస్ కౌతాళం పట్టణాధ్యక్షులుగా ఎస్.ఆనంద్‌రాజును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందాకృష్ణ మాదిగ ఆశయ సాధన కోసం కృషి చేస్తానన్నారు. నూతన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు మందాకృష్ణ మాదిగ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలన్నారు. ఇందులో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులుగా శంఖభేరి ఉలిగయ్య, ప్రధాన కార్యదర్శిగా బావిగడ్డ రాము, కోశాధికారిగా పరుసు, ప్రచార కార్యదర్శిగా సురేష్, సహాయ కార్యదర్శిగా ఆనంద్, తరుణ్, అధికార ప్రతినిధిగా శివకుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, గౌరవాధ్యక్షులు ఆనంద్‌రాజు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జాన్, మండలాధ్యక్షులు ఆనంద్, మండల ఉపాధ్యక్షులు విజయ్, మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, మండల అధికార్పరతినిధి చిన్న, మండల సహాయ కార్యదర్శి శేఖర్, కుంటనహాల్ ప్రసాద్, హుసేనిలు పాల్గొన్నారు.

# ఇంగల్‌దహాల్ హైస్కూల్‌ను కాంప్లెక్స్‌గా కొనసాగించండి

**హోళగుంద, అక్టోబర్28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇంగల్‌దహాల్ హైస్కూల్‌ను కాంప్లెక్స్‌గా కొనసాగించాలని ఎండిహల్లి సర్పంచ్ సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1961 సంవత్సరం నుండి ఎంతో మంది విద్యార్థులకు భవిష్యత్తును ఇచ్చిన ఈ స్కూల్ ఎంతో చరిత్రను కలిగి ఉందన్నారు. కాంప్లెక్స్‌లు వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు అన్ని మౌలిక వసతులు కలిగి ఉన్న ఈ స్కూల్‌కు దాదాపు 6.50ఎకరాల స్థలం, గ్రౌండ్, బాయ్స్ హాస్టల్, 20 మందికి పై భోజన సిబ్బంది, స్కూల్ కాంప్లెక్స్‌కు సంబంధించిన తొమ్మిది స్కూళ్లతో పక్కన గ్రామాలకు మంచి పేరు ఉన్న ఈ స్కూల్‌ను కాంప్లెక్స్‌ను తీసివేయాలన్న ఆలోచన మంచిదికాదన్నారు. ఇంగల్‌దహాల్ స్కూల్ కాంప్లెక్స్‌ను తీసివేస్తే చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు ఉరుకునే ప్రసక్తేలేదని వారు అన్నారు.

# ప్రజలు నమ్మదగిన పార్టీ టీడీపీనే....

**- ప్రతిఒక్కరూ టీడీపీ పార్టీ సభ్యత్వం పొందాలి**

**- మాజీ కౌన్సిలర్ మారుతి**

**ఆదోనిలీగల్, అక్టోబర్28, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఇందిరానగర్‌లో టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ మారుతి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వం కొనసాగుతుందన్నారు. ప్రజలు నమ్మదగిన పార్టీ టీడీపీ పార్టీ అని చెప్పారు. అద్భుతమైన సంక్షేమ పథకాలు కూడా టీడీపీ పార్టీతోనే సాధ్యమన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి వ్యక్తికి భద్రత చేకూరుతుందన్నారు. ప్రమాదవశాత్తు ఏమి జరిగినా సభ్యత్వం తీసుకున్న వ్యక్తికి ప్రభుత్వం తరపున రావాల్సిన భద్రత వుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# నేడు సిపిఐ రాష్ట్ర బృందం పర్యటన

**పత్తికొండ, అక్టోబరు 28,ప్రభాతవార్త :** ఈ నెల 29న నేడు మండల పరిధిలోని పందికోన హంద్రీనీవా రిజర్వాయర్, ప్రధాన కాలువను పూర్తికి సిపిఐ రాష్ట్ర బృందం పరిశీలించడానికి పర్యటిస్తున్నారని సిపిఐ మండల కార్యదర్శి డి రాజాసాహెబ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పందికోన రిజర్వాయర్ గత 12సం॥ల కిందట అసంపూర్తిగా రిజర్వాయర్‌ను పెట్టి నీరు వదలడం ఆ రిజర్వాయర్ సామర్థ్యత 2టిఎంసిలు ఉండవలసిన రిజర్వాయర్ అర్ధ పనులు చేసి అలాగే వదిలేయడం ద్వారా దాదాపు 12సం॥లు రిజర్వాయర్ పూర్తికాలేదని ఆ రిజర్వాయర్ పనులు పూర్తి చేసి పూర్తిస్థాయిలో కుడి, ఎడమ కాలువల ద్వారా పంటపొలాలకు నీరు ఇవ్వాలని, హంద్రీనీవా ప్రధాన కాలువను వెడల్పు చేసి విస్తరణ పనులు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి సిపిఐ బృందం పర్యటిస్తుందని ఈ బృందంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య, డి జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ పర్యటనను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# దేవాలయాల్లో దొంగతనం చేసే ముఠా అరెస్టు

**అవుకు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని కునుకుంట్ల, గ్రామ పొలిమేరల్లో ఉన్న పెద్దమ్మ గుడి వద్ద మరియు పూజారి ఇంట్లో దొంగతనం చేసిన ముఠాను అరెస్టు చేసినట్లు అవుకు ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు. ఈముఠా నుంచి మొత్తం రూ.5 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈముఠా



బేతంచెర్ల శివారులో ఉన్న అయ్యప్పస్వామి గుడి వద్ద మరియు పాములపాడు మండలం కృష్ణారావు పేట గ్రామంలో ఉన్న శివాలయం వద్ద దొంగతనం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్పీ, డోన్ డిఎస్పీ ఉత్తర్వుల మేరకు బనగానపల్లె సిఐ ఆధ్వర్యంలో అవుకు ఎస్ఐ మరియు సిబ్బంది కలిసి కొలిమిగుండ్ల మండలం బెలుంగుహల వద్ద ఈముఠాను అరెస్టుచేసినట్లు ఆయన తెలిపారు. వారిని విచారణ చేయగా దొంగతనంపై తెలిపిన స్థలాల్లో నేరం చేసినట్లు వారు ఒప్పుకున్నారు. ఈముఠా నుండి మొత్తం 30 తులాల వెండి, 7 గ్రాముల బంగారు, రూ.85 వేలు, 11 కేజిల సుబ్రమణ్యేశ్వర పంచలోహ విగ్రహం, ఇరువైఆరున్నర కేజిల విఘ్నేశ్వర పంచలోహ విగ్రహం, రెండు పల్సర్ మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాదిరాళ్లు

**:- టిడిపి పార్టీ కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర**

**తుగ్గలి, అక్టోబరు 28,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ప్రపంచవ్యాప్తంగా వెలుగొందడానికి కార్యకర్తలే పునాదిరాళ్లు అని టిడిపి పార్టీ కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర అన్నారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలో వారి స్వగృహం నందు పార్టీ సభ్యత్వాల నమోదు



కార్యక్రమాన్ని కోలాహలంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కొన్ని పార్టీలు అధికారం చేపట్టగానే కార్యకర్తలను పక్కన పెట్టే పార్టీలు ఉన్నాయని టిడిపి పార్టీ నిరంతరం కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. రూ.100లు సభ్యత్వం తీసుకుంటే ప్రమాదవశాత్తు ప్రాణాపాయం సంభవిస్తే రూ.5లక్షల భీమా వర్తిస్తుందని కార్యకర్తల కుటుంబాలకు అతిపెద్ద భరోసా అని తెలిపారు. కావున నాయకులు, కార్యకర్తలు పార్టీ సభ్యత్వాన్ని తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవిప్రసాద్, కర్ణయ్య, ఎరుకల సుంకన్న, డీలర్ నాగన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9 వేల లీటరల బెల్లం ఊట ధ్వంసం

**అవుకు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని పిక్కిల్లిపల్లె తాండ, మారెమడుగుల, కొండమనాయుని పల్లె గ్రామాల్లో ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ సిఐ వర్ధనాదేవి దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో దాదాపు 7 బట్టీల్లో ఉన్న 9 వేల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఆమె తెలిపారు. ఈసందర్భంగా సిఐ వర్ధనాదేవి మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్, నంద్యాల ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాముడు ఆదేశాల మేరకు అవుకు మండలంలో విస్తృతదాడులు నిర్వహించినట్లు ఆమె తెఇపారు. ఈదాడుల్లో నంద్యాల, బనగానపల్లె, కోవెలకుంట్ల ఎక్సైజ్ సిబ్బంది పాల్గొనడం జరిగిందని ఆమె తెలిపారు.

# సభ్యత్వం తీసుకుంటే రూ.5లక్షల భీమా..!

**తుగ్గలి, అక్టోబరు 28,ప్రభాతవార్త**

రూ.100లు చెల్లించి టిడిపి సభ్యత్వం తీసుకుంటే రూ.5లక్షల భీమా వస్తుందని టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు అన్నారు. సోమవారం మారెళ్ల గ్రామంలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ టిడిపి పార్టీ సభ్యత్వ రుసుం ఒక్క రూపాయితో మొదలై రూ.100లకు చేరిందన్నారు. టిడిపి మెంబర్‌షిప్ తీసుకోవడం సమాజంలో ఒక గొప్ప గౌరవం గుర్తింపుగా మారిందన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద భీమా తీసుకొచ్చిన తొలి పార్టీ టిడిపి అని గతంలో టిడిపి సభ్యత్వం తీసుకుంటే రూ.2లక్షలుగా ఉండే ప్రమాద భీమాను ఇప్పుడు రూ.5లక్షలకు పెంచిందన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారు సహజమరణం చెందితే మట్టి ఖర్చులకు రూ.10వేలు తక్షణమే వారి కుటుంబ సభ్యులకు అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకట్రాముడు, ముక్కెళ్ల రామచంద్ర, దేవరింటి వెంకట్రాముడు, నరేష్, శివశంకర్, కిట్టయ్య, వైకె భరత్, చంద్ర, రవి, మహేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో ఈ నెల31న గుడికల్ సద్గురు హుసేన్‌పీరా స్వాముల ఆరాధన

**వెల్దుర్తి, అక్టోబర్28,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని అల్లీపీరాసా స్వాముల భజనమందిరంలో ఈనెల31న శ్రీ గుడికల్ సద్గురు హుసేన్‌పీరా స్వాముల ఆరాధన మహోత్సవం మొదలవుతుందని వెల్దుర్తి గురుకుల సేవకుల సంఘం అధ్యక్షులు యు.కామేశ్వరయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయన గురుకుల సేవకులు, కార్యవర్గ సభ్యులతో కలిసి మాట్లాడుతూ 31న గురువారం గంధ మహోత్సవం, నవంబర్1న శుక్రవారం సద్గురు గాజహుసేన్ పీరాస్వాములు వారి అధ్యక్షతన జరుగునన్నారు. ఈ ఆరాధన మహోత్సవాలకు భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు. ఈ కారయక్రమంలో వెల్దుర్తి గురుకుల సేవకుల సంఘం వైస్ ప్రెసిడెంట్ కె.నారాయణ, ట్రెజరర్ సన్నిధి జ్ఞానేశ్వరయ్య, మేనేజర్ గొట్ల ఓమేంద్రబాబు, ప్రధాన కార్యదర్శులు ఆర్.నేతాజిరెడ్డి, గొట్ల శాంతమ్మ, గొట సర్వేశ్వరయ్య, ఉపకార్యదర్శులు గొట్ల శివ, జి.గురుప్రసాద్, కుమ్మరి ఓమేంద్రబాబు, వై.నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనారాయణ ఆంజనేయస్వామి ఆలయానికి జీర్ణోద్ధరణ

బండిఆత్మకూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త: మండలంలోని నారాయణపురం గ్రామంలో శ్రీనారాయణ ఆంజనేయస్వామి దేవాలయానికి సోమవారం జీర్ణోద్ధరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వేదపండితులు కృష్ణమోహన్ శర్మ, వింజమూరి గౌతమ్ శర్మ, వనం శ్రీనివాసశర్మ, జంధ్యాల హేమంత్ శర్మ దేవతామూర్తులకు అభిషేకాలు, కళాపకర్షణ ఈత్యాధి కార్యక్రమం నిర్వహించి గర్భగుడిలో ఉన్న ఆంజనేయస్వామి, నారాయణస్వామి విగ్రహాలను మరోకచోటికి తరలించారు. ఈఓ నాగప్రసాద్ మాట్లాడుతూ శ్రీనారాయణ ఆంజనేయ ఆలయానికి జీర్ణోద్ధరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. దేవాలయ పునఃనిర్మాణానికి సిజిఎఫ్ నిధుల నుండి రూ.1.20 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈగుడిని కూల్చివేసి అత్యాధుని హంగులతో కొత్త గుడిని నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాల శంకర్, మల్లిఖార్జున, నడిపినేని కృష్ణుడు, అనంతయ్య, విష్ణు, ఆనంద్, విఆర్వో రాజు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యాధులపై ఇంటింటి సర్వే చేయాలి

**కొత్తపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**

వ్యాధులపై నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే పకడ్బందిగా చేయాలని వైద్యాధికారి జబ్బిర్ తెలిపారు. సోమవారం మండలంలోని ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సక్రమిత, అసంక్రమిత వ్యాధుల గురించి ఇంటింటి సర్వేపై వైద్యసిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిం



చారు. అనంతరం వైద్యాధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ఇంటింటి సర్వే సంక్రమిత, అసంక్రమిత వ్యాధులపై వైద్యసిబ్బంది చేయాలన్నారు. ఇంటింటి సర్వేలో క్యాన్సర్, డయాబెటిక్, క్షయ, హైపవర్ టెన్షన్, పలు రకాల వ్యాధులపై ఇంటి వద్దనే సర్వేనిర్వహించాలన్నారు. సర్వేను హైరిస్కు ద్వారా బయోమెట్రిక్ ఓపిల ద్వారా చేసి పైకి పంపాలన్నారు. ఈసర్వే ద్వారా ఏ ఇంటిలో ఏ వ్యాధులున్నాయో గుర్తించి వైద్యం అందించేందుకు సులువుగా ఉంటుందన్నారు. ప్రతి వైద్యసిబ్బంది సర్వేను పకడ్బందిగా చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి హాకీమ్ రషీద్, స్టాఫ్ నర్సు, వైద్యసిబ్బంది సత్యం రెడ్డి, ఆశావర్కర్లు పలువురు ఉన్నారు.

# నకిలీ విద్యార్థి సంఘాలు, పోర్త్‌ఎస్టేట్ రంగంపై చర్యలు తీసుకోండి

**: నంద్యాల జిల్లా ప్రవేట్ స్కూలు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి**

**: రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రూ.65లక్షల విరాళం**

**: ప్రవేట్ స్కూల సమస్యలపై ముఖ్యమంత్రికి వివరించిన బిజ్జం సుబ్బారెడ్డి**

**ఆత్మకూరు, అక్టోబర్28, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలో ప్రవేట్ స్కూల దగ్గరకు వచ్చి విద్యార్థి సంఘాలు, పోర్త్‌ఎస్టేట్ అని చెబుకుంటూ హాల్‌చల్ చేస్తున్న నకిలీలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి నంద్యాల జిల్లా ప్రవేట్ స్కూలు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహయ నిధికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేట్ పాఠశాలల ద్వారా రూ.65లక్షలు విరాళాలు అందించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రవేట్ స్కూలు యాజమానుల సమస్యలను పరిష్కరించే విదంగా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన్నట్లు వివరించారు. ముఖ్యంగా నకిలీ విద్యార్థి సంఘం నాయకులు, పోర్త్‌ఎస్టేట్ నకీలిలపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి తెలిపిన్నట్లు తెలిపారు. వీరి వెంటా ఆత్మకూరు ఆదిత్య స్కూలు కరస్పాండెంట్ రమణారెడ్డి, కరివేన ప్రశాంతి స్కూలు కరస్పాండెట్ నాగశేషులు, వివిద జిల్లాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## మద్యం బాటిళ్లు స్వాధీనం....కేసు నమోదు

**పాములపాడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామ సమీపంలో సోమా నాయక్ అనే వ్యక్తి మద్యం విక్రయాలు చేపడుతుండగా అతని వద్ద నుండి 15 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు. సోమవారం సమాచారం మేరకు సోమా నాయక్ మద్యం విక్రయాలు చేపడుతుండగా 15 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ సురేష్‌బాబు వెల్లడించారు. గ్రామాల్లో మద్యం విక్రయాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామస్థులు బెల్టు విక్రయాలపై సమాచారం అందించాలని తెలిపారు.



## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన

**వెలుగోడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** సోమవారం వెలుగోడు మండలంలోని తహశీల్దార్ కార్యాలయం నందు ఏవో పవన్ కుమార్ సమక్షంలో ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి తహశీల్దార్ శ్రీనివాసగౌడ్, ఎంపీడిఓ మధుసూధన్‌రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ చంద్రశేఖర్ విచ్చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమైన పంటలు పండించి నేల సారవంతం పెంచడమే కాకుండా ప్రజా ఆరోగ్యం పెంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండలస్థాయి అధికారులతో పాటు ప్రకృతి వ్యవసాయ విభాగ సిబ్బంది నారాయణస్వామి, సుందరం, భాస్కర్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాల రేడియాలజీ విభాగంలో ఫ్యూజి సి ఆర్ రీడర్ ప్రింటర్

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల రేడియాలజి విభాగంలో ఫ్యూజి సి ఆర్ రీడర్ ప్రింటర్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్‌రెడ్డి చొరవతో తిరుపతి (ఎస్‌వీఆర్‌ఆర్) ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా ఉన్న ఫ్యూజి సి ఆర్ రీడర్ ప్రింటర్‌ను అక్కడన్న అధికారులతో మాట్లాడి మా ఆసుపత్రిలో పేషెంట్ల రద్దీ దృష్ట్యా మాకు కేటాయించమని అడిగిన వెంటనే ఎస్‌వీఆర్‌ఆర్‌జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.రవిప్రభు స్పందించి మిషన్ అందించడం జరిగిందన్నారు. ఈమిషన్ల ద్వారా పేషెంట్‌లకు తొందరగా ఎక్స్‌రే ఫిలిమ్స్ ప్రింట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయన్నారు. ఆసుపత్రిలో అత్యాధునిక వైద్యపరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పేషెంట్లకు ఈరోజు నుండి సి ఆర్ రీడర్ ప్రింటర్ సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. ఈకార్యక్రమానికి రేడియాలజి విభాగపు వైద్యులు డా.హరినాథ్, డిప్యూటి సివిల్ సర్జన్ డా.వెంకటరమణ, చీఫ్ రేడియోగ్రాఫర్ శ్రీరామ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదుపై అవగాహన

**నందవరం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మిగనూరు శాసన సభ్యులు డా.బి వి జయనాగేశ్వర్‌రెడ్డి అదేశాల మేరకు ఎమ్మిగనూరు పార్టీ కార్యాలయం నందు క్లస్టర్ ఇంచార్జీలు కాశీం వలి అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. బూత్ ఇంచార్జీలు ప్రతి గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో చిన్నకొత్తిలి సత్యనారాయణరెడ్డి, రాయచోటి రామకృష్ణారెడ్డి, కైరవాడి వీరేష్, పెద్దకొత్తిలి అదిశేషు, దబ్బా వీరన్న, నందవరం మండలం బూత్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం చట్టంపై అవగాహన సదస్సు

**కోడుమూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** కోడుమూరు మండల వ్యవసాయ శాఖలో పనిచేసే సిబ్బందికి సోమవారం మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ ఆధ్వర్యంలో సమాచారం చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2005 అక్టోబర్ 12న ఏర్పాటైన ఈ చట్టంపై అందరికీ అవగాహన ఉండాలన్నారు. తమ శాఖ పరిధిలో ఎవరైన సమాచారం కోసం వస్తే వారికి తప్పని సరిగా వారు కోరిన సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం కోసం ఇచ్చిన వినతులపై 30 రోజులల్లో సరైన సమాచారం అందించాలని, వీటిపై అజాగ్రత్త వహిస్తే చట్టం నుంచి చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అందుకే కోడుమూరు మండల వ్యవసాయ శాఖ పరిధిలో పనిచేసే వారంతా సమాచారం చట్టంపై ప్రత్యేక శ్రద్ద ఉండాలన్నారు. సమాచారం అందించడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. అనంతరం సిబ్బందితో ఆయన ప్రమాణం చేయించారు.

## గ్రామాల్లో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు

**ఆదోని, అక్టోబరు 28, ప్రభాతవార్త**

గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు కార్య క్రమం జోరందుకుందని తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు మండల పరిధిలోని అలసందగుత్తి, విరుపాపురం గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఉమాపతినాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతిఒక్కరికి పార్టీ అండగా ఉంటుందన్నారు. అలాగే నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఎల్లప్పుడు అందు బాటులో ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. తెదేపా సభ్యత్వం ద్వారా ప్రమాదవశాత్తు ఏదైన జరిగితే రూ.5లక్షలు, సహజమరణం పొందితే రూ.10వేలు మట్టి ఖర్చులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా ఉన్నత చదువులకు సహాయ, సహకారాలు అందించుటకు పార్టీ తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామస్వామి, ఉరుకుందరెడ్డి, వీర, సోమేశ్వర్, రవి, కృష్ణ, కాసీం, సోమనాథ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## ప్రతిఒక్కరూ పార్టీ సభ్యత్వం తీసుకోవాలి

**- టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి**

**గడివేముల, అక్టోబర్28, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ పార్టీ సభ్యత్వం తీసుకోవాలని, సభ్యత్వం పొందిన వారికి పార్టీ అండగా ఉంటుందని టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మండలకేంద్రమైన గడివేములలో టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో కూడా సభ్యత్వాన్ని పొందవచ్చన్నారు. ప్రతిఒక్కరూ రూ.100తో టీడీపీ పార్టీ సభ్యత్వం తీసుకోవాలని, రూ.5 లక్షల వరకు ప్రమాదబీమా, కుటుంబ సభ్యులకు, విద్య, ఉద్యోగ, వైద్య సాయం పొందుతారన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయనివిధంగా కార్యకర్తల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. ప్రతిఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకుని, నియోజకవర్గంలో మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమణారెడ్డి, నరేంద్రరెడ్డి, ఐటీడీపీ నాయకులు రాజు, షఫీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం....

**- సర్పంచ్ పాల్ దినకర్, ఎంపీడీఓ సుబ్బరాజు**

**- స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం ద్వారా పారిశుధ్య పనులు**

**కౌతాళం, అక్టోబర్28, ప్రభాతవార్త;** గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సర్పంచ్ పాల్‌దినకర్, ఎంపీడీఓ సుబ్బరాజు అన్నారు. ఈ మేరకు సోమవారం కౌతాళం గ్రామ పంచాయతీలో స్పెషల్ శశనిటేషన్ కార్యక్రమంలో భాగంగా మెయిన్ బజారు, ఆయా వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఎరిగేరి గ్రామానికి చెందిన అదనపు ప్రయివేట్ పారిశుద్ధ్య కార్మికులతో డ్రెయినేజీల్లో పేరుకుపోయిన పూడికతీత పనులను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంపీడీఓ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. ప్రజలు కూడా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపిస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. పారిశుద్ధ్యం లోపం వల్లే దోమలువ్యాప్తి చెంది రోగాలబారిన పడే ప్రమాదం ఉందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.



## ఎన్‌హెచ్340సి జాతీయరహదారిపై వన్యప్రానుల మృత్యుఘోష

**బైర్లూటి సమీపంలో రోడ్డుదాడుతూ గోల్డెన్‌జాకల్ జంతువు మృతి**

**ఆత్మకూరు, అక్టోబర్28, ప్రభాతవార్త:** రహదారుల విస్తీర్ణ పనులు కొనసాగుతున్న నేపధ్యంలో నల్లమల పెద్దపులుల అభయారణ్యంలో ఎన్‌హెచ్ 340సి జాతీయ రహదారిపై వన్యప్రానుల మృత్యుఘోష కొనసాగుతునే ఉందని చెప్పవచ్చు. సోమవారం నల్లమల అటవీ ప్రాంతంలోని కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై గోల్డెన్‌జాకల్ అరుదైన జంతువు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన్నట్లు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ విషయంపై అటవీశాఖ ఉన్నతాధికారులకు సమాచారంను కనుకొనేందుకు ప్రయత్నించగా అధికారుల పోన్‌లు రింగుఅవుతున్నప్పటికి ఫోన్‌లతో ఎలాంటి సమాచారం ఇవ్వలేక పోయారు. నిత్యం రద్దీగా తిరుగుతున్న వాహనాలతో జాతీయ రహదారిపై అటవీశాఖలో అటూవైపు ఇటూవైపు రోడ్డు దాడుతున్న క్రమంలో వాహనాలు తగిలి రోడ్డు ప్రమాదంలో వన్యప్రానులు మృత్యుఘోష పడుతునే ఉన్నాయి. అతివేగంగా వెళ్లే వాహనాలపై అటవీశాఖ ప్రత్యేక పెట్రోలింగ్ పెటిన్నప్పటికి ఫలితం శూన్యంగా మారిందని చెప్పవచ్చు. ఏదిఏమైన్నప్పటికి నల్లమల పెద్దపులుల అభయారణ్యంలో ఏదోఒకచోట జాతీయ రహదారిపై వన్యప్రానుల మృత్యుఘోష వినిపిస్తునే ఉందని వన్యప్రానుల ప్రేమికులు వాపోతున్నారు. ఇప్పటికైన అటవీశాఖ అధికారులు తగిన చొరవ తీసుకోని వాహనాలతో మృతి చెందుతున్న వన్యప్రానుల సంరక్షణ చేసే విదంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని పలువురు ప్రజలు వాపోతున్నారు.



## 9వేల లీటర్ల బెల్లంఊట ధ్వంసం

**బనగానపల్లె, అక్టోబర్28, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని పిక్కిల్లిపల్లెతండా, కొండమనాయునిపల్లె, మారేమడుగు గ్రామాల అటవీ ప్రాంతంలో సోమవారం 9వేల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు నంద్యాల జిల్లా డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణదాస్ తెలిపారు. లక్ష్మణదాస్ తెలిపిన వివరాల మేరకు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు పిక్కిల్లిపల్లెతండా, కొండమనాయునిపల్లె, మారేమడుగు గ్రామాల అటవీ ప్రాంతాల్లో నాటుసారా స్థావరాల పై తమ సిబ్బందితో కోవెలకుంట్ల ఎక్సైజ్ ఎస్ఐ ప్రవీణ్, సిబ్బంది, బనగానపల్లె ఎక్సైజ్ ఎస్ఐ కమలాకర్, సిబ్బందితో కలిసి విస్తృత దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ వర్ధనాదేవి మాట్లాడుతూ నంద్యాల, బనగానపల్లె, కోవెలకుంట్ల ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బందితో కలిసి బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలో విస్తృత దాడులు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ దాడుల్లో సారా తయారీకి సిద్ధం చేసిన ఏడు బట్టీల్లో ఉన్న 9వేల లీటర్ల బెల్లం ఊటను మరియు సారా తయారీ సామాగ్రిని ధ్వంసం చేసినట్లు ఆమె తెలిపారు. సారా తయారీదారులు తమ పద్దతులు మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ తనిఖీల్లో బనగానపల్లె, కోవెలకుంట్ల ఎక్సైజ్ స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీశైల మల్లన్నకు సోమవారం సేవలు

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్28, ప్రభాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం ఆనవాయితి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆధికారులు, అర్చకస్వాములు, వేద, ఆగమ పండితులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**:- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి**

**ఆలూరు, అక్టోబరు 28, ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి, మండల కార్యదర్శి షాకీర్‌లు అన్నారు. సోమవారం పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం వద్ద రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎంఈఓ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణస్వామి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని, కనీస వేతనం రూ.12వేలు ఇవ్వాలని, ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు రూ.20లు ఇవ్వాలని, ఉచిత గ్యాస్ సరఫరా చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.1లక్ష ఇవ్వాలని, ఏడాదికి రెండు జతల బట్టలు యూనిఫాం ఇవ్వాలని, ప్రమాద భీమా రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని ఎంఈఓలు చిరంజీవి, కోమలాదేవిలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రత్నమ్మ, అజినమ్మ, మేరి, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమఠానికి రూ.లక్ష విరాళం

**మంత్రాలయం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి బెంగళూరు పట్టణానికి చెందిన నాగరత్నమ్మ అనే భక్తురాలు రూ.లక్ష విరాళం ఇచ్చినట్లు శ్రీమఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ వెంకటేష్‌జోషి సోమవారం విలేకరులకు తెలిపారు. ఉచిత అన్నదానానికి ఈ విరాళం అందించినట్లు పేర్కొన్నారు. ఈ భక్తురాలిని ని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించినట్లు తెలియజేశారు.

## కెజిబివి పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి సుభాన్

**పగిడ్యాల, అక్టోబరు 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల కేజిబివి పాఠశాలను సోమవారం మండల విద్యా శాఖాధికారి పి.సుభాన్ సందర్శించారు. ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరును మెగా పేరెంట్స్, టీచర్స్ గురించి వివరించారు. నవంబరు 14వతేదీన విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయుల తల్లిదండ్రులకు వివరించి వారి నుంచి అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందన్నారు. ఈ మెగా పేరెంట్స్, టీచర్స్ ఈవెంటును పండుగ వాతావారణంలో నిర్వహించవలసి వుంటుందన్నారు. ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ద వహించి విద్యాభివృద్ధికి కృషిచేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులందరిపై ఎంతైనావుందనీ మండల విద్యాశాఖాధికారి పి. సుభాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉష, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.



## పారిశుధ్య దినసరి కూలీల సమస్యలు పరిష్కారించాలి

**నందికొట్కూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** పట్టణ పురపాలక సంఘం పరిధిలో గత ఐదు సంవత్సరాలుగా 60 మంది పారిశుధ్య కార్మికులు దినసరి కూలీలుగా పని చేస్తున్నారని వారి సమస్యలను పరిష్కారించాలనిఇ సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డా.బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య లకు వినతి పత్రం అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో జల్లా నాయకులు వై.నరసింహ్ములు మాట్లాడుతు దనసరి కూలీలు కనీస వేతన చట్టానికి నోచుకోకుండా అతి తక్కువ వేతనాలతో జీవనం గడుపుతున్నారని, సమస్యలు పరిష్కారించడంలో పాలక పార్టీలు వైఫల్యం చెందాయన్నారు. కూలీలకు కనీస వవేతనం రూ.18 వేలు ఇఛ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిఇక్కయ్య, వెంకటేశ్వరగౌడు, ఎం.గోపాల్, కార్మీకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని శవం లభ్యం

**కోవెలకుంట్ల, అక్టోబరు 28, ప్రభాతవార్త :** స్థానిక రెవెన్యు కార్యాలయం అవణలో కోర్టుకు ఎదురుగా రోడ్డు ప్రక్కన ఓ వ్యక్తి చనిపోయి ఉన్నాడు ఇతని వయసు సు 40సంవత్సరాలు ఉంటంది గుర్తుపట్టుటకు అనవాల్లు నలుపు రంగు షర్టు, మరియు నసీం కలర్ పంచ దరించి ఉన్నాడని యస్ఐ మల్లికార్జనరెడ్డి చెప్పారు. ఒంటపై ఎటువంటి గాయాలు లేవు, ఎవరైనా అచూకి తెలిసిన ఎడల కోవెలకుర్ల యస్ఐ సెల నెంబరు 9121101173కు కాల చేయాలని కోరారు.



## అక్రమాలకు పాల్పడిన ఇంచార్జ్ హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

**ఆదోని అర్బన్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌ఆర్ లేబర్ కాలనీ మున్సిపల్ హైస్కూల్‌లో అక్రమాలకు పాల్పడిన ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు రమేష్ నాయుడుపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెవైఎం నాయకులు నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భారతీయ జనతా యువమోర్చ ఆద్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిజెవైఎం నాయకులు నాగరాజు మాట్లాడుతూ ఎన్‌సిసి కేర్ టేకర్‌గా వ్యవహరించిన రమేష్ నాయుడు ఎన్‌సిసి విద్యార్థుల యూనిఫాం కొరకు ప్రభుత్వం విద్యారులకు రూ.3800లు విద్యార్థుల అకౌంట్‌లో జమచేస్తే వాటిని విద్యార్థుల ద్వారా డ్రా చేసుకుని అందులో రూ.3500లు అక్రమంగా విద్యార్థుల నుంచి తీసుకోవడం జరిగిందని ఆరోపించారు. గత మూడేళ్లుగా ఎన్‌సిసి యూనిట్ ఉంటే ప్రస్తుతం ఈ ఎన్‌సిసి కేర్ టేకర్ రమేష్ నాయుడు ఎన్‌సిసి ఆఫీసర్ ట్రైనింగ్ క్యాంప్‌కి వెళ్లకపోవడంతో ఎన్‌సిసి అధికారులు విచారణ చేసి ఎన్‌సిసి యూనిట్‌ను రద్దు చేశారని ఇది విద్యార్థులకు తీరని అన్యాయం చేయడం జరిగిందన్నారు. ఎన్‌సిసి కేర్ టేకర్ రమేష్ నాయుడు నిర్లక్ష్యం కారణంగా ఆ పాఠశాలలో ఎన్‌సిసి రద్దు చేయడం జరిగిందన్నారు. ఎన్‌సిసి ద్వారా మిలిటరీకి కానీ, నేవీ కానీ, ఎయిర్‌ఫోర్స్ రంగాల్లో ఎన్‌సిసి సంబంధించిన ఏ, బి, సి సర్టిఫికేట్ల ద్వారా దేశాన్ని రక్షించేటువంటి సేవకు విద్యార్థులను దూరం చేసిన రమేష్‌నాయుడుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం, బిజెపి నాయకులు మహేష్ నాయక్, లక్ష్మన్న, ముఖేష్, సన్నప్ప, యువరాజ్, కిరణ్, నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.




## శబరిమలకు 16వసారి పాదయాత్రగా బయలుదేరిన గురుస్వాములు

ఆదోని అర్బన్, అక్టోబరు 28, ప్రభాతవార్త

గురుస్వామి శ్రీనివాస్ ఆచారి ఆద్వర్యంలో ఆదోని నుండి శబరిమలకు 16వసారి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ పాదయాత్ర అనంతపురం, బెంగళూరు మీదుగా సెలమ్, డిండిగల్, తేని, కుంబ్లీ, పులిమేడ్ మీదుగా నెలరోజులలో శబరిమల సన్నిధానం చేరుకుంటామని స్వాములు తెలిపారు. ఈ యాత్రలో స్వాములు పంపారెడ్డి స్వామి, మల్లిస్వామి, ప్రహాల్లాద స్వామి, రంగన్న స్వామి, శ్రీనివాస్‌రెడ్డి స్వామితో పాటు మొత్తం 15మంది స్వాములు పాదయాత్రగా బయలుదేరారు.

## నాటుసారా అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**జూపాడుబంగ్లా, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పి.లింగాపురం గ్రామం దగ్గర నాటు సారా అమ్ముతున్న గుండెపోగు కళ్యాణ్ అనే వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లుగా ఎక్సైజ్ సి.ఐ. రామాంజనేయులు తెలిపారు. కర్నూలు జిఇల్లా డిప్యూటి కమీషనర్ శ్రీదేవి, నంద్యాల జిల్లా ఎక్సైజ్‌అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు నందికొట్కూరు ప్రోహిబషన్ రియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని జూపాడుబంగ్లా మండలంలో దాడులు నిర్వహించి సారా అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జఫ్రుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

## పగిడ్యాల జెడ్పీపాఠశాలకు పోడియంను అందజేసిన పూర్వపు విద్యార్థులు

**పగిడ్యాల, అక్టోబరు 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల జెడ్పీపాఠశాలకు సోమవారం పూర్వపు విద్యార్థులు రాయపు శ్రీలతారెడ్డి, రాయపు కిరణ్‌కుమార్‌రెడ్డి రూ. 11,000లు విలువచేసే పోడియంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు పూర్వపు విద్యార్థి రాయపు కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకున్నందుకు పూర్వపు పాఠశాలకు కృతజ్ఞతతో పోడియంను అందజేశామన్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపధ్యాయులు కె. మధుసూధనరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడే పూర్వపు విద్యార్థులు కృషిచేయడం అబినందననీయమన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు ఎస్‌ఎ రషీద్ మియ్యా, శ్రీదాశ్రీ తోకల పీతాంబరెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొని దాత పూర్వపు విద్యార్థి రాయపు కిరణ్ కుమార్‌రెడ్డిని దుశ్శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**: ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఉమేష్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు మైనా**

**ఆలూరు, అక్టోబరు 28, ప్రభాతవార్త :** విద్యారంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఉమేష్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు మైనా అన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి విద్యార్థులు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ గోవింద్ సింగ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యాదీవెన, వసతి దీవెన నిధులు రూ.3,480కోట్లు పెండింగ్‌లో ఉంచిందని దీనివల్ల చదువులు పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికేట్ల కోసం పడరానిఇ పాట్లు పడుతున్నారన్నారు. పలు యూనివర్సిటీల్లో సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో గత ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలకు అనుమతి ఇస్తామని యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. నూతన ప్రభుత్వం బకాయిలు విడుదల చేయడంలో జాప్యం చేస్తుందన్నారు. తక్షణమే బకాయిలు విడుదల చేయాలన్నారు. అలాగే ఎన్నికల హామీలో భాగంగా తల్లికివందనం పథకం ఇచ్చారని ఈ పథకం ఈ విద్యాసంవత్సరం అమలు చేస్తారో లేదో అన్న గందరగోళం నెలకొన్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అమలుపై స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. జీఓ.77 వల్ల విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని యువగళం పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో రద్దు చేస్తామని నేటి విద్యాశాఖ మంత్రి హామీ ఇచ్చారని కానీ జీఓ రద్దు గురించి పలుమార్లు అడిగినా వాటి ఊసేలేదన్నారు. ఎంతో ఆర్భాటంగా తీసుకొచ్చిన డిగ్రీ హానర్స్ విధానం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని విద్యార్థికి కోర్సు ఎంపిక చేసే హక్కును కాలరాసిందని వెంటనే ఈ విధానంను రద్దు చేయాలన్నారు. అలాగే గత ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు చేసిందని వెంటనే పున:ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఇప్పుడున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు రూ.3వేలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు మహేష్, చంద్ర, బోటయ్య, మండల నాయకులు పురుషోత్తం, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

**ఆదోని, అక్టోబరు 28, ప్రభాతవార్త :** డిగ్రీ, ఇంజనీరింగ్, బి-ఫార్మసి వంటి ఉన్నతమైన విద్యలో పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆద్వర్యంలో పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ 2024-25 విద్యాసంవత్సరం ప్రారంభమైందని 1,3,5సెమిస్టర్‌లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి సర్క్యులర్ వచ్చిందని ఇప్పటికే కొన్ని ప్రైవేటు కళాశాలల్లో యాజమాన్యం పెండింగ్‌లో ఉన్న మొత్తం డబ్బులు జమ చేయడం లేదని విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తుందని కానీ ప్రభుత్వం డబ్బులు జమచేయడం లేదని తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించాలన్నారు. ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు రూ.3వేలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గౌస్, నాయకులు శశిధర్, భరత్, సంజయ్, లోకేష్, రవితేజ, ఫరీద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం

**తుగ్గలి, అక్టోబరు 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మారెళ్ల గ్రామంలో విధి ఆడిన వింత నాటకంలో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన ముగ్గురు ఆడపిల్లలు జయశ్రీ(12), అంకిత(8), ఉష(5)లు తల్లిదండ్రులను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. అయితే సోమవారం మారెళ్లలో అనాథలైన ఆడపిల్లలకు స్థానిక టిడిపి నాయకుడు, మాజీ ఎంపిటిసి ఈడిగ వెంకట్‌రాముడుతో కలిసి టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, రామలింగయ్య పల్లెకు చెందిన మల్లికార్జున, హరిలు రూ.3500లు ఆర్థిక సహాయాన్ని అందచేసి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్‌నాయుడు మాట్లాడుతూ నిరుపేద బిడ్డలు చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. ముగ్గురు ఆడబిడ్డలు అనాధలుగా కావడం తన మనసును చలించిందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో వారికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరెంటి వెంకట్రాముడు, హోసూరు రామచంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సమాచారహక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**మంత్రాలయం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**

మంత్రాలయం మండలంలోని వ్యవసాయశాఖ సిబ్బంది సమాచారహక్కు చట్టంపై తప్పకుండా అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి జీరాగణేష్ అన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో మండలంలోని ఏఈఓలు, ఎంపిఈఓలు, విఏఏలకు సమాచారహక్కు చట్టంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తి సమాచారహక్కు చట్టంతో సమాచారం అడిగితే వారికి సమాచారం ఇచ్చేవిధంగా వ్యవసాయశాఖ సిబ్బంది సిద్దంగా ఉండాలన్నారు. సమాచారహక్కు చట్టంపై కనీస అవగాహన కలిగి ఉన్నప్పుడే ఖచ్చితమైన సమాచారాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున వ్యవసాయశాఖ సిబ్బంది సమాచారహక్కు చట్టంపై అవగాహన పెంచుకోవాలన్నారు.

## నిత్యన్నదాన ప్రసాద వితరణకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్28, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు సోమవారంనాడు విజయవాడ బీమిరెడ్డి కోటిరెడ్డి కుటుంబ సభ్యులు రూ.1,00,116/-ల విరాళమును పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు అందజేసారు. విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

# క్లోరినేషన్ చేసిన నీటినే సరఫరా చేయండి-కలెక్టరు

**: పారిశుద్య చర్యలు ముమ్మరం చేయండి**
**: సిసిరోడ్ల నిర్మాణ పనులు నాన్యతతో నిర్మించండి**
**నంద్యాల, అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి**

రుద్రవరము మండలంలో పారిశుద్య ర్యలు ముమ్మరము చర్యలతో పాటు క్లోరినేషన్ చేసిన నీటినినే సరఫరా చేసి డయేరియాను నియంత్రణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టరు రాజకుమారి యంపిడిఓ గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగు అదికారులను అదేశించారు. సోమవారము కలెక్టరేట్‌లోని సెంటినరీ హాల్లో ప్రజా సమస్యల పరిస్కారవేదిక లో బాగంగా పిజిఅర్‌యస్ ఎపి సేవా సర్వీసులు నైపున్యగణన తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు జేసి విష్ణుచరన్ స్పెషల్ డిప్యుయి కలెక్టరు పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ రుద్రవరము మండలంలోడయేరియా పూర్తి నియంత్రణలోకి వచ్చేంతవరకు పారిశుద్య చర్యలు ముమ్మరము చేయడముతో పాటు క్లోరినేషన్ చేసిన నీటినే సరఫరా చేయాలని అదికారులను అదేశించారు. ప్రజలకు సురక్షిత మంచినీటి సరఫరా చేయడంతో ఉందుకు విఫలం అవుతున్నారని కలెక్టరు అర్‌డబ్యుస్ అదికారులను



ప్రశ్నించారు. రుద్రవరము మండంలోని అర్‌డబ్యుయస్ అదికారులు ఖచ్చితమైన సురక్షత నీరు అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని కలెక్టరు అసహనము వ్యక్తం చేశారు. పనితీరు మెరుగు పరుచుకోకపోతే ర్యలు తప్పవని అదేశించారు. జిల్లాలో అన్ని మున్సుపాల్టిలో మండలాల్లో రక్షత తాగునీటి వ్యవస్థపై ప్రత్యే శ్రద్ధ తీసుకోవడముతో పాటు ఎలాంటి వ్యాదులు ప్రబలకుండా చక్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పైపుణ్య గణన శిక్షణా కార్యక్రమాన్ని మంగలవారము పిజిఅర్‌యస్ హాల్లో ఏర్పాటు చేశామని ఇందుకు సంబందించి ప్రతి మున్సుపాల్టి అన్ని మండలాల నుండి ప్రతిభగల ఇద్దరు డిజిటల అసిస్టెంట్లు శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యేలా ర్యలు తీసుకోవాలని కలెక్టరు చెప్పారు. వీడియో కాన్పరెన్సు ద్వారా మండల స్థాయిలో ఉన్న సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 31 తేది ప్రభుత్వం ఎన్టీఅర్ భరోసా పించను మొత్తాన్ని డ్రా చేసుకుని నవంబరు 1వ తేదిన అబ్దిదారులకు పంఇపినీ చేసేందుకు సిద్దంగా ఉండాలని కలెక్టరు అన్నారు. పల్లె పండుగ లో శంకుస్థాపన చేసిన సిసిరోడ్లు పనుల నాన్యతతో రాజీ పడకుండకుండా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు,. చేపట్టినర నిర్మాణ పనులను క్వాల్టి కంట్రోల బృందాలతో తనికి చేయిస్తామని కలెక్టరు అన్నారు. ఓటర్ల సవరణజాబితా సవరణకు సంబందించిఈ నెల 29తేదిన డ్రాఫ్ట్ రోల్ జాబితాను పబ్లిక్ చేయాలన్నారు గురి ంతను పొవదిన రాజకీయ పార్టిల ప్రతినిదులతో సమావేషాలు నిర్వమించుకోవడంతో పాటు అంతకు ముందు అవినీతి నిరోదక వారోత్సవాల సందర్భముగా కలెక్టరేట్లఓ ఎఓ రవికుమారు అఇవనీతి నిర్మూలనపై అదికారులందరిచే ప్రతిజ్ఞచేయించారు.

# ముళ్లపొదల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్.. పొంచివున్న ప్రమాదం

**నందవరం, అక్టోబర్ 28, ప్రభాతవార్తః**

అనునిత్యం పలు చోటు విద్యుత్‌ఘాతానికి ముగ జీవులు, మనుషులు మరిణిస్తున్నట్లు పత్రికల్లో రావడం సర్వసాధారణంగా మనకు కనిపిస్తూనే ఉంది. ఇలాంటి మరణాలు జరగకుండా అరికట్టాలని జిల్లా అధికారులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లకు చుట్టు కంచెవేసి విద్యుత్‌ఘాతానికి గురికాకుండా చూడాలని జిల్లా అధికారులు అదేశిస్తున్నారు. ఇలాంటి అదేశాలు విద్యుత్ అధికారులు గాలికి వదిలేస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే మండల పరిధిలోని తుంగభద్ర నది అనుకొని ఉన్న జొహరాపురం గ్రామంలో ముళ్ళపొదల్లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌తో ప్రమాదం పొంచి ఉన్న విద్యుత్ అధికారులకు ఏమాత్రం పట్టడం లేదని గ్రామస్థులు అవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ ఫార్మర్‌కు రక్షణ ఏర్పాటు చేయాల్సి ఉన్నా సంబంధిత అధికారులు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు.దీంతో ట్రాన్స్ ఫార్మర్‌కు పక్కన వెళ్లె ప్రజలు, పక్కనే ఉన్న గృహాల వారు భయాందోళనకు గురవుతున్నారు. పైగా ముళ్ళపొదల్లో ట్రాన్స్ ఫార్మర్ ఉండడంతో రోడ్డు గుండా వెళ్లాలనుకునేవారికి ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్‌శాఖ అధికారుల స్పందించి ట్రాన్స్ ఫార్మర్



చుట్టు కంపను తొలగించి, రక్షణ కవచాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్‌కు కంచె, ట్రాన్స్ ఫార్మర్ చుట్టు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్లను పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధిః**

నంద్యాల పట్టణంలో భాగంగా రోడ్లను అనుసంధానం చేస్తు రోడ్లును వేసి అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాలలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న రోడ్లను పరిశీలించారు. అనంతరం అక్కడున్న ప్రజలను రోడ్ల సమస్యల గురించి తెలుసుకున్నారు. రోడ్ల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని మంత్రి ఫరూక్ ప్రజలకు హామి ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, షబ్బీర్, బుజ్జి (రాజేష్), అధికారులు పాల్గొన్నారు.

# జీవ వైవిధ్యాన్ని పరిరక్షించండి



**నంద్యాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధిః**

జిల్లాలో జీవ వైవిధ్య పరిరక్షణకు స్థానికంగా వున్న జీవ వనరులను గుర్తించి ప్రజలకు ప్రయోజనాలు అందించడమే అధర్ ఎఫెక్టివ్ ఏరియా బెస్ట్ కన్జర్వేషన్ మేజర్స్ ప్రధాన ఉద్దేశ్యమని యుఎన్డిపి ప్రతినిధి రుషిపంత్ వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో యుఎన్‌డిపి బృందం వ్యవసాయ,వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు పరిశ్రమలు, డిఆర్‌డిఏ, ఇరిగేషన్‌శాఖలతో శాఖల అధికారులతో ప్రిలిమినరీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరు జి రాజకుమారి జాయింట్ కలెక్టరు సి విష్ణుచరణ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా యుఎన్డిడి ప్రతినిధి రుషిపంత్ మాట్లాడుతూ జిల్లాలోని అటవీప్రాంతాలు, పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్ట్ లు ఇతర ప్రభావంతమైన ప్రాంత జీవ వైవిధ్యపరిరక్షణకు స్థానికంగా ఉన్న జీవ వనరులను గుర్తించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల ప్రభావిత ప్రాంతాల్లో స్థానికంగా ఉన్న వనరులను గుర్తించి ప్రజలకు స్థిరమైన అభివృద్ధి ప్రయోజనాలను అందించడమే ఓఈసిఎంఎస్ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమన్నారు. ఇందుకోసం సంబంధిత అధికారులు, జిల్లా యంత్రాంగం సహకారం అందించాలని కోరారు. జిల్లా కలెక్టరు జి రాజకుమారి మాట్లాడుతూ యుఎన్డిపి బృంద సభ్యులకు జిల్లా యంత్రాంగం తరుపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లాలో ప్రముఖ దేవాలయాలు, సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, పరిశ్రమలు, నల్లమల అటవీ ప్రాంతాల్లో ప్రభావంత వెలుపల పరిధిలో ఉన్న జీవ వనరులను గుర్తించి ప్రజలకు ఏవిధంగా ప్రయోజనాలు చేకూర్చగలమో అన్వేషించాలని సంబంధిత అధికారులను అదేశించారు.

# మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

**కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 28, ప్రభాతవార్తః**



నగరంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించి అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులను అదేశించారు. సోమవారం నగకపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్య క్రమానికి 21 ఫిర్యాదులు వచ్చాయి. ఆర్జీదారుల నుండి కమిషనర్ ఫిర్యాదులు స్వీకరిస్తు వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదేశించారు. పరిష్కారవేదికలో వచ్చిన కొన్ని ఆర్జీలు టీడ్కో గృహానికి అనర్హులు కాబడినందున తాము చెల్లించిన డిడి నగదును వెనక్కు ఇవ్వాలని పలువురు ఆర్జీలు సమర్పించుకున్నారు. సుందరయ్య పార్కు పార్థసారధినగర్ పార్కులను అభివృద్ధి చేయాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుల్లారెడ్డి కోరారు. సీతారామనగర్ నందు సామూహిక మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయని స్థానికుడు సయ్యద్ చిన్న హుస్సేన్ ఫిర్యాదు చేశారు. నాగేంద్రనగర్ కాలనీ, ఎఫ్‌సిఐ కాలనీలో శ్రీశైల నగర్, రాధానగర్, రేణుకనగర్‌లో రహదారులు, మురుగుకాల్వలు నిర్మించాలని స్థానిక ఎస్సీ కాలనీ అసోసియేషన్ నాయకులు కోరారు. నగరంలో వర్షాలతో పలు ప్రాంతాల్లో రహదారులు మురుగుకాల ్వలు పాడయిపోయాయని ముఖ్యంగా తాము పర్యటించిన 16, 19, 20, 29, 37, 38 వార్డులు అస్తవ్యస్తంగా ఉన్నాయని వెంటనే అవసరమైన మరమ్మత్తులు, నిర్మాణ పనులు చేపట్టాలని సిపిఐ పార్టీ నాయకులు పి రామకృష్ణారెడ్డి తదితరులు కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఆరోగ్య అధికారి విశే ్వశ్వర్‌రెడ్డి, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, సిటిప్లానర్ ప్రదీఫ్ కుమార్, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను నిర్ణిత గడువులోపల పరిష్కరించండి

**-విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయం చేస్తాం**
**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**
**నంద్యాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధిః**



నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కాం వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాది దారుల నుంచి 115 ఫిర్యాదులు స్వీకరించారు. ఈసందర్భంగా ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ చేసి పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలనిఫిర్యాదులను మళ్లి పునరావృతం కాకుండా చూడలని నిర్ణిత గడువులోపల ఫిర్యాదులను పరిష్కరించాలని ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించరాదని సంబంధిత అధికారులతో చట్టపరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదేశించారు. ఈఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు, అన్నదమ్ముల అస్తితగాదాలు మొదలైనవి ఉన్నారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్‌స్టేషన్, సర్కిల్ అఫీస్, డిఎస్పీ కార్యాలయాల్లో జరిగే " ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడ పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులుగా పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ యుగంధర్‌బాబు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి..!

**:- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



**ఆదోని, అక్టోబరు 28,ప్రభాతవార్త**

ప్రజా సమస్యలను వేగవంతంగా,నాణ్యతగా గడువులోగ పరిష్కారించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాయలంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు నాణ్యతగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్ యం చేయకుండ ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరిచేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్లు ఆఫ్ సర్వేయర్లు శ్రీనివాసరాజు,వేణు సూర్య,డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి,డిఎల్‌డిఓ ప్రభాకర్‌రెడ్డి,డిఎల్‌పిఓ నూర్జహాన్,ఆర్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ,గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్,ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన డియస్పీ

**నందికొట్కూరు, అక్టోబర్ 28,ప్రభాతవార్త:**



నందికొట్కూరు సర్కిల్ పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు పోలీసు స్టేషన్‌ను ఆత్మకూరు డియస్పీ రామాంజినాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో డియస్పీ రికార్డులను, గదులను, నమోదు అయిన కేసుల వివరాలను ఎస్సైని అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడే వారిపై గట్టినిఘాపెట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం, బ్రాహ్మణకొట్కూరు ఎస్సై తిరుపాలు,సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్టు షాపులను నిర్వహిస్తే బెల్టు తీస్తాం

**- కోడుమూరు ఎక్సైజ్ సి.ఐ మంజుల**
**కోడుమూరు,అక్టోబర్ 28, ప్రభాతవార్త :**



కోడుమూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా బెల్టు షాపులను నిర్వహిస్తే బెల్టు తీస్తామని సి.ఐ మంజుల హెచ్చరించారు. సోమవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఆమె విలేఖరులతో మాట్లాడారు. గ్రామాలల్లో మద్యం అమ్మకాలపై తాము ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగమే కోడుమూరు పట్టణంలో ఉన్న మద్యం దుఖాణాల నుంచి 25 మద్యం బాటిల్ ్సను ద్విచక్ర వాహనం ద్వారా గూడూరు మండలం చనుగొండ్ల గ్రామం నుంచి తీసుకెళ్తున్న బోయ ఉరుకుందును పట్టుకొని సోదా చేయగా అతని దగ్గర ఉన్న ఎపి మద్యంను స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం నిందుడిని అరెస్టు చేసి కేసునమోదు చేసుకొని రిమాండ్‌కు పంపుతున్నామన్నారు. అక్రమ మద్యం అమ్మకాలు కానీ, ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చే వాటి వివరాలను ఎవరైన తమకు సమాచారం అందిస్తే వాటిపై చర్యలు తీసుకొంటామన్నారు. అక్రమ మద్యం వ్యాపారాలపై సమాచారం ఇచ్చే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రస్తుతం కోడుమూరు ఎక్సైజ్ పరిధిలోని ఆయా మద్యం దుఖాణాలల్లో తప్పని సరిగా మద్యం విక్రయాలను ప్రభుత్వం సూచించిన ధరలకే విక్రయించాలని సూచించారు. అక్రమ మద్యం వ్యాపారాలను నిలువరించిన దాడిలో కోడుమూరు ఎస్సై లక్ష్మీదేవి,చంద్రమోహన్,సిబ్బంది తిరుపాల్,సుజాతలు ఉన్నారు.

# అనుమానస్పదంగా మహిళా మృతి

**బండిఆత్మకూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్తః**



మండలంలోని లింగాపురం గ్రామంలో వివాహిత సుజాత (34) అనుమానస ్పదంగా మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. మృతురాలు సుజాతకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతురాలు తండ్రి శేఖర్‌రెడ్డి ఫిర్యాదుతో అనుమానస్పద మృతిగా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బండిఆత్మకూరు ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపారు.

# పార్టీ బలోపేతానికి ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలి

**:- ఆలూరు ఎమ్మెల్యే బూసెని విరుపాక్షి**



**ఆలూరు,అక్టోబరు 28,ప్రభాతవార్త**

వైఎస్సార్‌సిపి పార్టీ బలోపేతానికి ప్రతిఒక్క కార్యకర్త,వైకాపా అభిమానులు కృషి చేయాలని ఆలూరు ఎమ్మెల్యే బూసెని విరుపాక్షి అన్నారు. సోమవారం ఆలూరు, ఆస్పరి వైసిపి మండల స్థాయి నాయకులతో ఎమ్మెల్యే విరుపాక్షి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ పథకాలు అంటూ రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజులైనా ఒక్క అభివృద్ధి, సంక్షేమ పథకం కూడా ప్రవేశపెట్టలేదని మండిపడ్డారు. గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప అవి ఆచరణలో మాత్రం కనబడడం లేదన్నారు. అలాగే ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఉన్న ప్రతి వైకాపా కార్యకర్త,నాయకులు ఇక నుండి ప్రభుత్వ విధ్వంస రాజకీయానికి ఎదురునిలబడి ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి ఏ విధంగా అయితే మంచిచేశారో ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా రాష్ట్రంలో విధ్వంస పాలనకు చమరగీతం పాడాలని రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి మనమందరం కలిసికట్టుగా ఉండి పార్టీని సంసిద్ధం చేసుకోవాలని ఎమ్మెల్యే నాయకులకు ఆదేశించారు. అలాగే ప్రతి మండలంలోని గ్రామ,మండల,నియోజకవర్గ కమిటీలు వేయడం ద్వారా నాయకులలో నూతన ఉత్సాహం రెట్టింపు అవుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# నంద్యాల అర్డిఓగా బాద్యతల స్వీకరణ

**నంద్యాల, అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిది**



నంద్యాల డివిజన్ అర్డిఓ చల్లా విశ్వనాద్ సోమవారము బాద్యతలు చేపట్టారు. ఈయన కర్నూలు జిల్లా సుజలస్రవంతిలో పని చేసేవారు. ఈయనకు నంద్యాల అర్డిఓగా నియమించడము సోమవారము బాద్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న మల్లికార్జున రెడ్డిని విజయవాడకు బదలీచేశారు.

# నంద్యాలలో ఫైఓవర్ వంతెన కింద అక్రమకట్టడాలు తొలగింపు

**: లబోదిబో అంటున్న పేదలు**
**: ఇవి సరే బడా నేతల కట్టడాల గతేమి సారూ..!**



**నంద్యాల, అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిది**

నంద్యాల పట్టణంలోని అక్రమల కట్ట్ డాలకు మున్సుపల్ అదికారులు సిద్ద్ ం అయిదానికి ముందుగా ఫైఓవర్ వెంతన కింద ఉన్న అక్రమ కట్టడాలను తొలగిస్తున్నారు. సోమవారము ఉదయమే జేసితో అక్కడున్న కట్టడాలను మొత ్తం తొలగిస్తున్నారు. దీనితో పొట్ట నింపుకోవడానికి వంతెనను అశ్రయంగా చేసుకుని కాస్త కట్టడము అంటే చుట్టు గొడల మాదిరిగా నిర్మాణము చేసుకుంటే వాటిపై మున్సుపల్ శాఖ ప్రతాపము చూపించడము జరిగింది. వారి ప్రతాపము అంతా పేద బ్రతుకులమీదనే అనే విమర్శలు వస్తున్నాయి. అక్కడున్న వారు ఎంతో నివారించిన కూడా అపకుండా అన్నింటిని కూల్చారు. పేదల జీవితాలపై చూపుతున్న ప్రతాపము బడా నేతలు అక్రమించిన కట్టడాలపై ఎందుకు చూపలేక పోతున్నారు లనే విమర్శలు వస్తున్నాయి.అంత ఎందుకు టిటిడి కళ్యాణ మండపము వద్ద జరుగుతున్న తంతు ఈ అదికారులకు తెలియదా అనే అంటున్నారు. మరి అలాంటి వాటిని కూడా కూల్చాలి కదా? ఇదే కేవలము ఎవరికి అడ్డము కూడా రాదు కాని అక్కడ కోట్లు విలువ చేసే స్థలాలను అక్రమించిన కూడా అటు వెపు చూడరు చేస్తే ఏమి జరుగుతోందో వారికి తెలుసు కాబట్టి అందుకు వారి జోలిక వెల్లరనే అరోపనులు ఉన్నాయి.

# ప్రశాంతంగా ముగిసిన వేలంపాటలు

**బనగానపల్లె, అక్టోబర్28, ప్రభాతవార్త:**



బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో టెంకాయలు విక్రయించుకునే హక్కు లకు సంబంధించిన వేలంపాటలు ప్రశాంతంగా ముగిశాయి. గత మూడు నెలలుగా వివిధ కారణాలతో వాయిదాపడుతూ వచ్చిన ఈ వేలంపాటలు సోమవారం ఉదయం 10 గంటలకు ఆలయ ఈవో బి.చంద్రుడు, ప్రత్యేకాధికారి హరిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ వేలంపాటల్లో టెంకాయలు విక్రయించుకునే హక్కుతోపాటు తలనీలాలు పోగుచేసుకునే హక్కు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కులకు వేలంపాటు నిర్వహించారు. ఈ నేపథ్యంలో టెంకాయలను విక్రయించుకునే హక్కును యాగంటిపల్లె గ్రామానికి చెందిన రామనాథరెడ్డి రూ.13లక్షలకు దక్కించుకున్నారు. అదే విధంగా కొబ్బరి చిప్పలు పోగుచేసుకునే హక్కును పాతపాడు గ్రామానికి చెందిన సుబ్బరాయుడు అనే వ్యక్తి రూ.1.50లక్షలకు వేలంపాట దక్కించుకున్నారు. కాగా తలనీలాలు వేలంపాటకు ఎవరు ముందుకు రాకపోవడంతో నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు మహేష్ శర్మ, సత్యమయ్య, దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, రమేష్, ఆర్కియాలజి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**-డిఎస్పీ రవికుమార్**



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 28, ప్రభాతవార్తః**

రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆళ్లగడ్డ డిఎస్పీ రవికుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్ ్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో ఈమెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈశిబిరానికి ఆళ్లగడ్డ డిఎస్పీ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేశారు. పలువురు సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది కూడ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో శాంతిభద్రతల సంరక్షణలో ఎందరో పోలీసులు ప్రాణత్యాగం చేశారన్నారు. వారి ప్రాణత్యాగాల జ్ఞాపకమే పోలీస్ అమరవీరుల దినోత్ ్సవం అన్నారు. రక్తదానం వల్ల అపదలో వున్న ప్రాణాన్ని కాపాడినవారం అవుతామన్నారు. అనంతరం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి చైర్మన్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రసిడెంట్ డా.వెస్లి, ఆళ్లగడ్డ టౌన్ సిఐ చిరంజీవి, కోవెలకుంట్ల సిఐ హనుమంతనాయక్, శిరివెళ్ళ సిఐ వంశీదర్, ఎస్ఐలు షేక్ నగీనా, జయప్ప, రమేష్‌రెడ్డి, రమణయ్య సిబ్బంది, ప్రజాసంఘాల నాయకులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ వెంకటేశ్వర్లు

**కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 28 ప్రభాతవార్త**

కర్నూలు సర్వజన వైద్యశాల సూపర్డెంట్ గా డాక్టర్ వెంకటేశ్వరులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఆదేశాలు జారీ చేసింది గతంలో ఇక్కడ ఇంచార్జ్ సూపర్డెంట్ గా పనిచేసిన డాక్టర్ ప్రభాకర్ రెడ్డిని ఇన్చార్జి బాధితుల నుంచి తొలగించారు ఆయన ఘడియతో రాసిక్ విభాగం హెచ్చెడిగా మాత్రమే కొనసాగనున్నారు తాజాగా కార్మికులు జనరల్ హాస్పిటల్ లోని ఆర్థోపెడిక్ విభాగం హెచ్చెడిగా ఉన్న వెంకటేశ్వర్లు కు సూపరింటెండెంట్ గా బాధ్యతలు ఇచ్చారు ఆయన సోమవారం బాధ్యతలు చేపట్టనున్నారు ఈ బదిల్లకు సంబంధించి గడిచిన నెల రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు స్థిరపడింది

# నడిబజారులో బాణాసంచాల విక్రయాలు

**: ప్రమాదాలు జరిగితే ఎవ్వరిది బాధ్యత**
**ప్యాపిలి అక్టోబరు28 ప్రభాతవార్త:**

దేశ వ్యాప్తంగా దీపావళి సంబరాలు అంబరాన్ని అంటుతాయి. పెద్దల నుండి చిన్న పిల్లల వరకు బాణాలను కాల్చడం అంటే ఆనందమే ఆనందమే..సంబరాలు, ఆనందాల మాటున ప్రమాదాలు కూడ పోంచి ఉంటాయని దీపావళి సంబరాలలో జరిగిన సంఘటలను చూస్తే అర్ధమవుతుంది. బాణా సంచా కొందరికి సందడి.. మరికొందరికి భయానకం..దీపావళి నాడు వీధులలో బాణాసంచాల మోత మోగుతుంది. బాణాసంచాల వ్యాపారం కోట్లాది రూపాయలలో సాగుతుంది. బాణాలను విక్రయశాలల నిర్వహణలో ప్రమాదాలు జరగకుండ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. గతంలో బాణాసంచాల విక్రయషాపులు ఉన్న శివారు ప్రాంతాలు నేడు నడిరోడ్డులుగా మారాయి. దీనితో బాణాలసంచాల షాపులు నిర్వహణ కూడ ప్రమాదకరంగా మారింది. ప్యాపిలిలో దీపావళి వస్తే చాలు సంబరాలు ఆకాశాన్ని అంటుతాయి. ప్యాపిలిలో ఉన్న రద్దీగా ఉన్న బజారులోనే బాణాల విక్రయాలను నిర్వహిస్తున్నారు. రద్దీగా ఉన్న ప్రాంతాలలో బాణాల అమ్మకాల షాపులు ఏర్పాటు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. మెయిన్ బజారులో మూడు ప్రాంతాలలో బాణసంచాలను విక్రయిస్తున్నారని తెలిపారు. దీపావళి బాణాల అమ్మకాల సమయంలో ప్రమాదాలు సంభవిస్తే నష్టపోయేదెవ్వరని ప్రశ్నిస్తున్నారు. గతంలో పాఠశాల ఆవరణలో బాణాసంచాలను విక్రయించాలని ఆదేశాలు ఉన ్నప్పటికి పట్టించుకోకుండ మెయిన్‌బజార్‌లోనే నిర్వహించడం ప్రమాదకరమని తెలిసినప్పటికి వ్యాపారస్తులు మాత్రం



బాణాల అంగళ్లను నిర్వహిస్తున్నారని ప్రజలు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండనే బాణసంచాలను విక్రయిస్తున్నప్పటికి పట్టించుకోనే నాధుడే కరువయ్యారని, ఇప్పటికైన అధికారులు స్పందించి రద్దీ ప్రాంతాలలో కాకుండ బహిరంగ ప్రదేశాలలో బాణసంచాల అమ్మకాలను నిర్వహించాలని ప్రజలు కోరారు.